సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
బుధవారం, 18 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 170
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## 200 కొత్త రైళ్లకు శ్రీకారం

**50 అమృత్ భారత్ ట్రైన్స్ రెడీ**
**మోడ్రన్ రైళ్లను అందుబాటులోకి తెస్తున్నాం**
**తెలంగాణలోనే రైళ్ళ తయారీ కేంద్రం**
**రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన**

న్యూఢిల్లీ,జూన్ 17(సాక్ష్యం): పట్టాలపై పరిగెత్తడానికి కొత్తగా 200 రైళ్లు తయారవుతున్నట్టు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. వీటిలో చాలావరకు తెలంగాణలోనే తయారవుతుడం విశేషం. వీటిలో అధునాతన

మిగతా 2 లో..



## ఖనిజాల సరఫరా వ్యవస్థను బలపరుస్తాం

**దేశాన్ని ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**
**ఖనిజ సరఫరా వ్యవస్థ బలోపేతంపై సమీక్ష**

న్యూఢిల్లీ,జూన్ 17(సాక్ష్యం): కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రేర్ ఎర్త్, కీలక ఖనిజాల భద్రతపై ప్రత్యేక అంతర్ మంత్రిత్వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో

మిగతా 2 లో..

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబులతో దాడి చేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడి జరిగిందని సదరు మీడియా పేర్కొంది. అంతేకాకుండా, గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ను కూడా క్షిపణితో లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ దాడుల వెనుక మొసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇరాన్‌లోని అణు స్థావరాల వివరాలు, కీలక శాస్త్రవేత్తలు, అధికారుల నివాసాల సమాచారాన్ని మొసాద్ ఇజ్రాయెల్‌కు చేరవేసిందని చెబుతున్నారు. ఇరాన్‌లోకి భారీగా డ్రోన్లను తరలించి ఇజ్రాయెల్ చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ వెనుక కూడా మొసాద్ హస్తం ఉందని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే మొసాద్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఈ దాడికి పాల్పడింది. రాత్రి సమయాల్లోనే ఇరాన్ ఈ క్షిపణి దాడులు నిర్వహిస్తోంది.

### ఇరాన్ రాజధానిపై
# బాంబుల వర్షం
## టెహ్రాన్ టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులు

- క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడులు
- అణు శాస్త్రవేత్తలపై ఇజ్రాయెల్ దాడి
- 10 మంది శాస్త్రవేత్తలు మృతి!?
- ఇరాన్ యుద్ధకాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ షాద్మానీ హతం
- యురేనియం శుద్ధి కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి
- అండర్ గ్రౌండ్ సెంట్రీఫ్యూజ్ పూర్తిగా ధ్వంసం
- భయంలో తెహ్రాన్ ప్రజలు.. భారీగా వలసలు
- ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న యుద్ధం



టెహ్రాన్,జూన్ 17(సాక్ష్యం): ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరిగిన ఘర్షణలో ఇజ్రాయెల్ సైన్యం సంచలన ప్రకటన చేసింది. ఇజ్రాయెల్ రక్షణ దళం ఇరాన్‌పై చేసిన దాడుల్లో కనీసం 10 మంది ఇరాన్‌కు చెందిన అణు శాస్త్రవేత్తలు మరణించారని పేర్కొంది. ఇరాన్ అణు సామర్థ్యాన్ని బలహీనపరిచే లక్ష్యంతో చేసిన దాడుల ద్వారా ఇరాన్ తమ విలువైన అణు శాస్త్రవేత్తలను కోల్పోయిందని, తాము హతమార్చామని ఇజ్రాయెల్ సైన్యం చెబుతోంది. ఇజ్రాయెల్ సైన్యం చేసిన ప్రకటన ప్రకారం, ఈ శాస్త్రవేత్తలందరూ ఇరాన్ అణు కార్యక్రమాన్ని

మిగతా 2 లో..

## జీ7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు
## హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్

వాషింగ్టన్,జూన్17(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వదేశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు




చోటుచేసుకొన్నాయి. ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే

మిగతా 2 లో..

### బీఆర్ఎస్ ఫోన్‌ట్యాపింగ్‌తోనే
# కాంగ్రెస్ ఓటమి
## వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్

- గత ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాప్
- మా ఫోన్ ట్యాప్ జరిగిందనే అనుమానం
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ వ్యవహారంలో కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు.

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

- ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్
- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటల, అరవింద్ , రఘునందన్ రావు
- బాధితులలో నేతలు, జర్నలిస్టులు, సినీ సెలబ్రిటీలు!
- షర్మిల ఫోన్‌ను ట్యాప్‌చేసిన గత ప్రభుత్వం
- చెల్లి సమాచారాన్ని అన్నకు చేరవేసినట్లు అనుమానాలు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న

మిగతా 3 లో..

### మూడెకరాల రైతులకు తొలుత
# రైతుభరోసా
## 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం
### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం,జూన్ 17(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు

మిగతా 2 లో..

### రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం
# రూపకల్పన

**వివిధ రాష్ట్రాల పద్ధతుల అధ్యయనానికి త్రిసభ్య కమిటీ**
**నాలుగు ప్రాంతాల్లో అధునాతన గోశాలల నిర్మాణం**
**గోసంరక్షణపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**



హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): రాష్ట్రంలో గోవులను సంరక్షించేందుకు సమగ్రమైన విధానాన్ని రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందు కోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు ముగ్గురు కీలక అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న విశిష్ట స్థానాన్ని, భక్తుల

మిగతా 2 లో..

## బనకచర్లతో తెలంగాణకు నష్టం

- ఇప్పటికే కేంద్రానికి పలుసార్లు చెప్పాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- బనకచర్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- నేడు అఖిలపక్షం భేటీకి పిలుపు

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో చంద్రబాబు ప్రపోజ్ చేసిన అతిపెద్ద ప్రాజెక్టు బనకచర్ల. గోదావరి నీటిని సీమకు తరలించే ఈ ప్రాజెక్టుపై ఏపీ చాలా శ్రద్ధ పెడుతోంది.



ఇప్పటికే దాని కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఫండింగ్ ఎలా రాబట్టాలో కూడా రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఓ వైపు ఏపీ ఈ ప్రాజెక్టుపై చకాచకా పనులు చేస్తుంటే.. ఇంకోవైపు తెలంగాణ కూడా చాలా వేగంగా మూవ్ అవుతోంది. ప్రాజెక్టుపై

మిగతా 3 లో..

## నేటినుండి టెట్ పరీక్షలు

**రాష్ట్రవ్యాప్తంగా 66 కేంద్రాల్లో పరీక్షలు**

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): రాష్ట్రంలో నేటి నుంచి ఈనెల 30 వరకు టెట్ పరీక్షలు

మిగతా 3 లో..

### నాపై అసత్య, నిరాధార
# ఆరోపణలు

- హామీలు అమలు చేయ చేతకాక కుయుక్తులు
- అందుకే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి..
- మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- టీపీసీసీ చీఫ్‌కు కేటీఆర్ లీగల్ నోటీస్

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణలో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో అసత్య.. నిరాధార ఆరోపణలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. మహేశ్ కుమార్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పేరిట అసత్య ఆరోపణలు చేశారని మండిపడ్డారు. హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు తన చేతికానీతాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని

మిగతా 3 లో..



## జూబ్లీహిల్స్‌కు ఇప్పుడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

**సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇప్పట్లో నోటిఫికేషన్ ఉండకపోవచ్చని, రెండు, మూడు రాష్ట్రాల్లో ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పటికే వచ్చిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పుడే ఉండకపోవచ్చని తెలిపారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## అప్పులు.. కేసులు.. దబాయింపులు !

ఉమ్మడి ఎపి రాష్ట్రాన్ని విడదీసిన తరవాత రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు లక్ష్యం నెరవేరిందా అంటే లేదనే చెప్పాలి. ఉమ్మడి ఎపికన్నా దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రం ఏర్పడ్డదే తమ అధికారం కోసం అన్నరీతిలో తెలంగాణలో దాదాపు పదేళ్ల పాటు టిఆర్ఎస్ లేదా బిఆర్ఎస్ రాజ్యమేలింది. ఐదేళ్లపాటు జగన్ కూడా ఎపిని సర్వనాశనం చేసి, అన్నింటా అవినీతిని జొప్పించారు. ఇలా దోపిడీ రాజ్యం నడిచింది. తెలుగు రాష్ట్రాల్లో దోపిడీని ప్రజలు పట్టించుకోకుండా పందేరాలకోసం పడిగాపులు కాస్తున్నారు. ఇక తెలంగాణలో అయితే ధనిక రాష్ట్రమంటూ అప్పులకుప్పను చేసింది. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేసింది. కాళేశ్వరం పేరుతో లక్షకోట్లు గోదాట్లో పోసారు. ఇది పనికిరాని ప్రాజెక్ట్ అంటూ తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా వ్యాఖ్యానించారు. ఇది వయబుల్ కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపెంకం,చేపల పెంకం, రైతుబంధు, ఈ కార్ రేసు వంటివన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇందులో పెట్టిన డబ్బులన్నీ స్వార్థానికి వాడుకున్నారు. కోట్లల్లో అవినీతి జరిగింది. దీనిపై విచారణ కూడా సీరియస్‌గా సాగడం లేదు. ఏడాదిన్నరయినా ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కూసూ తేలడం లేదు. ఇవన్నీ మరచిపోయి కెటిఆర్ సవాళ్లు విసురుతున్నారు. హరీష్ రావు విమర్శలు చేస్తున్నారు. కవిత ఒంటికాలు మీద లేస్తున్నారు. మా నాయనకు నోటీసులు ఇస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తప్ప ఇతరులు పాలనకు పనికిరారన్న రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజానికి కేసులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలి. నిజాయితీ నిరూపించుకోవాలి. కానీ నిగగ్గదీస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాళ్లు విసరుతూ చట్టాన్ని అపహాస్యం చేస్తున్నారు. దమ్ముంటే లై డిటెక్టర్ పరీక్షలకు రావాలని సవాల్ చేస్తున్నారు. సిఎం రేవంత్‌ను లై డిటెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ చేయడం ఆయన అసహనాన్ని తెలియచేస్తోంది. కుంభకోణం లేదు..లంబకోసం లేదు..లొట్టపీసు కేసు అంటూ అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు. పదేళ్లపాటు దర్జాగా పాలన సాగించి, దగా చేసిన నేతలు ఇవాళ సవాళ్లు విసరుతున్నారు. సవాళ్లు విసిరితే ఇక చట్టాలు ఎందుకు..? కోర్టులు ఎందుకో చెప్పాలి. ఫార్ములా కార్ రేసులో తప్పు చేయలేదని అంటున్నారు. తప్పు చేయకపోతే...నేరుగా 55 కోట్లు ఎందుకు తరలించారన్నదానికి సమాధానం చెప్పాలి. నీ ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు విడుదల చేసే అధికారం ఎవరిచ్చారన్నది చెప్పాలి. విచారణకు హాజరు కావడానికి మందీ మార్బలాన్ని వెనకేసుకుని రావడం ఎక్కడి ప్రజాస్వామ్యమో చెప్పాలి. కెటిఆర్ విచారణకు వెళుతున్నారా లేక ..ఏదైనా విజయయాత్రకు వెళుతున్నారా చెప్పాలి. చేసిన తప్పులకు ప్రజాకోర్టులో ప్రజలు ఇప్పటికే శిక్షించారు. కెటిఆర్ విచారణకు వస్తుంటే దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించాల్సి వచ్చింది. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఇంత జరిగినా కెటిఆర్‌కు తాను చేసిన తప్పేంటో తెలియడం లేదని అనుకుంటే ఎలా. తప్పు చేయలేదని నటించినంత మాత్రాన తప్పులు ఒప్పులు కావు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అంటున్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో మంచిదని చెబుతున్నారు. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ వచ్చి నగరాన్ని కీర్తించారట. హైదరాబాద్ నగర బ్రాండ్ నాకు ముఖ్యం. పారదర్శకంగా రూ.46 కోట్లు బ్యాంక్ టు బ్యాంక్ విధానంలో చెల్లించిన తర్వాత అవినీతి ఎక్కడిది..? మనీ లాండరింగ్ ఎక్కడిది..?. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదు. ప్రతి పైసాకి లెక్క ఉంది. ఫార్ములా ఈ రేస్ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం జరిగింది అంటూ వితండవదం చేస్తున్నారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని చేస్తున్న వాదన ఆయన అమాయకత్వాన్ని చాటుతోంది. ఆయన ఇన్నాళ్లూ ఎలాంటి జ్ఞానం లేకుండా మంత్రిగా వెలగబెట్టారని అర్థం అవుతోంది. జగన్ కూడా ఎపిలో కూటమి విఫలం అయ్యిందని విమర్శలు మొదలు పెట్టారు. అప్పులు చేసి ఏం చేశారో చెబితే బాగుండేది. కానీ అలాకాకుండా అధికారం కోసం ఇప్పటి నుంచే తనవంతుగా ఎదురుదాడి యత్నాలకు శ్రీకారం చుట్టారు. రాజకీయ అవినీతిని విచారించేందుకు లోకపాల్ లాంటి సంస్థలే శరణ్యం. ఈ దిశగా అడుగులు పడాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

### ఇరాన్ రాజధానిపై
# బాంబుల వర్షం

మొదటిపేజీ తరువాయి..

ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు టాప్ 10 అణు శాస్త్రవేత్తల మరణంతో భారీ విధ్వంసం సృష్టించగల అణు ఆయుధాల కార్యక్రమానికి తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలింది. ఇజ్రాయెల్



సైన్యం మాట్లాడుతూ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మొసాద్ నుంచి సమాచారం అందుకున్న తర్వాత, %×ణఖీ% ఇరాన్ అణు శాస్త్రవేత్తలపై దాడి చేసి వారిని హతమార్చిందని తెలిపింది. ఇరాన్ తన అణు ఆయుధాలను అభివృద్ధి చేయడానికి చాలా దగ్గరగా వచ్చిందని, ఇది ఇజ్రాయెల్ జాతీయ భద్రతకు చాలా పెద్ద ముప్పుగా పరిణమిస్తుందని ఇజ్రాయెల్ పేర్కొంది. ఈ ముప్పును దృష్టిలో ఉంచుకుని, %×ణఖీ% ఇరాన్ 10 మంది అగ్ర అణు శాస్త్రవేత్తలను హతమార్చింది.ఇజ్రాయెల్, ఐక్యరాజ్యసమితి అణు వాచ్‌డాగ్ ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందాలను పాటించడం లేదని ప్రకటించిన తర్వాత ఇరాన్‌పై దాడి చేసిందని గమనించాలి, ఇది అణు ఆయుధాల వ్యాప్తిని నిరోధించే లక్ష్యంతో రూపొందించారు. అయితే, దీనికి ప్రతిస్పందనగా, ఇరాన్ ఒక కొత్త యురేనియం వింగ్‌ను ఏర్పాటు చేస్తుందని పేర్కొంది. యురేనియం సుసంపన్నత కార్యక్రమాన్ని శాంతియుత లక్ష్యాలను సాధించడానికి మాత్రమే రూపొందించామని ఇరాన్ పేర్కొంది. ఇజ్రాయెల్ రక్షణ దళాలు మంగళవారం రాత్రి జరిపిన దాడిలో ఇరాన్ యుద్ధకాల చీఫ్ ఆఫ్ స్టాఫ్, సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సన్నిహితుడు అలీ షాద్మానీని హతమార్చినట్లు ప్రకటించింది. "ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌కు అందిన కచ్చితమైన నిఘా సమాచారం. వైమానిక దళ యుద్ధ విమానాలు టెహ్రాన్ నడిబొడ్డున ఉన్న ఒక ప్రధాన కార్యాలయంపై దాడి చేసి, యుద్ధ చీఫ్ ఆఫ్ స్టాఫ్, అత్యంత సీనియర్ సైనిక కమాండర్, ఇరాన్ నాయకుడు అలీ ఖమేనీకి అత్యంత సన్నిహితుడు అలీ షాద్మానీని చంపాయి" అని %×ణఖీ శ%లో ఒక పోస్ట్‌లో తెలిపింది. ఇరాన్ నుంచి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన తర్వాత మధ్య ఇజ్రాయెల్ అంతటా సైరన్లు మోగుతున్నాయి. సైరన్లు మోగుతున్న ప్రాంతాల్లోని పౌరులు బాంబు షెల్టర్లలోకి ప్రవేశించి తదుపరి నోటీసు వచ్చే వరకు వాటిలో ఉండాలని సూచించారు. ఇరాన్‌తో వివాదం కారణంగా చెక్ రిపబ్లిక్, స్లోవేకియా ఇజ్రాయెల్ నుంచి వందల మంది విదేశీయులు వెళ్లిపోతున్నారు. ఇరాన్‌లోని నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారం లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులకు సంబంధించిన కీలక అప్‌డేట్ బయటికి వచ్చింది. దాడి వల్ల ఆ కర్మాగారంలో అండర్ గ్రౌండ్‌లో ఉన్న సెంట్రీఫ్యూజ్ గదులపై ప్రత్యక్ష ప్రభావం పడిందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) మంగళవారం వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడి జరిపిన అనంతరం నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారానికి సంబంధించిన హై రెజల్యూషన్ శాటిలైట్ ఫొటోలను ఐఏఈఏ సేకరించింది. ఈ ఫొటోలను విశ్లేషించిన ఐఏఈఏ నిపుణులు– దాడి వల్ల అండర్ గ్రౌండ్‌లో ఉన్న సెంట్రీఫ్యూజ్ గదులు ప్రభావితమైనట్లు నిర్ధరించారు. ఇజ్రాయెల్ కురిపించిన బాంబుల వర్షానికి నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారంలో భూమిపై ఉన్న ఒక హాల్, అందులోని ఎలక్ట్రికల్ పరికరాలు కూడా ధ్వంసమైనట్లు గుర్తించారు.

## జి7 సదస్సును వీడిన అమెరికా అధ్యక్షుడు

మొదటిపేజీ తరువాయి..

ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ–57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి–2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి' అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది. మరోవైపు, ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. 'నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఇకపోతే ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలు భూగర్భం లో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ–57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి. ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతం శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాలు చేసి నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

## 200 కొత్త రైళ్లకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

ట్రైన్స్ ఉన్నాయి. ఇటీవలే రైల్వే ట్రాక్లు మార్చడంతో పాటు వాటి స్పీడ్ లిమిట్ కూడా పెంచడంతో దానికి తగ్గట్టుగా మోడ్రన్ రైళ్లను అందుబాటులోకి తెస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోను రైల్వే మంత్రి తన సోషల్ మీడియా హ్యాండిల్ లో పోస్ట్ చేసారు.లేటెస్ట్ గా తయారైన రైళ్లలో 50 నమో భారత్ ట్రైన్స్ ఉన్నాయి. ఇవి పూర్తిగా ఏసీతో ఉండే ప్యాసింజర్ ట్రైన్స్. ప్రయోగాత్మకంగా గుజరాత్‌లో అహ్మదాబాద్ నుంచి భుజ్, బిహార్‌లో పాట్నా నుంచి జయ్‌నగర్ వరకూ నడిపారు. వీటికి ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో మరో 50 నమో భారత్ ఏసీ రైళ్లను దేశవ్యాప్తంగా నడపడానికి రెడీ చేసారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దగ్గర దూరాలకు వెళ్లే ప్యాసింజర్ రైళ్ళ కొరత విపరీతంగా ఉంది. దాన్ని అధిగమించడం కోసం రైల్వే శాఖ 100 %వీజువీఖ% రైళ్లను రెడీ చేసింది. ఇవన్నీ తెలంగాణలోని కాజీపేట రైల్వే ఫ్యాక్టరీలో తయారయ్యాయి. సాధారణంగా మెమూ రైళ్లకు 8-12 బోగీలు ఉంటాయి. కానీ కొత్తగా ప్రవేశపడుతున్న %వీజువీఖ% లకు 16-20 బోగీలు ఉండనున్నాయి. వీటితో ప్యాసింజర్ రైళ్ళ కొరత చాలా వరకూ తీరనున్నట్టు రైల్వే మంత్రి తెలిపారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే సామాన్యుల కోసం ప్రవేశపెట్టిన నాన్-ఏసీ అమృత్ భారత్ రైళ్లు ప్రస్తుతం మూడు ఉన్నాయి. అవికాక 6రైళ్లు రెడీ అయ్యాయి. ఇప్పుడు మరొక 50 అమృత్ భారత్ ట్రైన్లను తయారు చేస్తున్నట్టు అశ్విని వైష్ణవి ప్రకటించారు. ఈ అమృత్ భారత్ రైళ్ళ లో కేవలం జనరల్, స్లీపర్ క్లాసులు మాత్రమే ఉంయి. ఈ ప్రకటనతో మొత్తం మీద సామాన్యుల కష్టాలను ఇన్నాళ్లకు రైల్వే గుర్తించింది అన్న కామెంట్స్ వినపడుతున్నాయి

## ఖనిజాల సరఫరా వ్యవస్థను బలపరుస్తాం

మొదటిపేజీ తరువాయి..

అణుఊర్జా, ఉక్కు, భారీ పరిశ్రమలు, వాణిజ్య శాఖల అధికారులతో పాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి కూడా పాల్గొన్నారు.ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక శక్తి (ఎనర్జీ), జాతీయ భద్రతకు కీలకమైన ఖనిజాల సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు అనుసరించాల్సిన మార్గాలపై ఈ సమాశేశంలో చర్చించారు. మైనింగ్ నుంచి రిఫైనింగ్ వరకు.. అలాగే ఆఖరి వినియోగ దశ వరకు మొత్తం వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఈ మీటింగ్‌లో కీలక చర్చ జరిగింది.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం ప్రారంభించిన జాతీయ కీలక ఖనిజ మిషన్ అమలు ప్రణాళికలపై సమీక్ష జరిపారు. ఖనిజ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంపై ప్రభుత్వం ఆత్మనిర్భర్ దృష్టితో వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. "విలక్షణ, కీలక ఖనిజాల సరఫరా వ్యవస్థను బలపరచడం.. వాటి వినియోగ ప్రక్రియలను మెరుగుపరచడం ద్వారా దేశాన్ని ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

### బీఆర్ఎస్ ఫోన్‌ట్యాపింగ్‌తోనే
# కాంగ్రెస్ ఓటమి



మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## జూబ్లీహిల్స్‌కు ఇప్పడే ఉపఎన్నిక ఉండకపోవచ్చు

మొదటిపేజీ తరువాయి..

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు అసెంబ్లీ తమకు గెజిట్ పంపించిందని గుర్తుచేశారు. ఆ గెజిట్ తాము యథాతథంగా కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని అన్నారు. జూబ్లీహిల్స్‌లో డిసెంబర్ వరకు కొత్త ఎమ్మెల్యే ఎన్నిక జరగాలని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చాలా సంస్కరణలను తీసుకువస్తోందని తెలంగాణ





రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. బూత్ లెవెల్ ఏజెంట్స్, ఈఆర్‌ఓలతో ఇంటరాక్ట్ కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. వీరికి ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. పోలింగ్ స్టేషన్‌లలో మినిమం ఓటర్ల సంఖ్యను 1200కు కుదించిందని గుర్తుచేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆంక్షలను 200 మీటర్ల నుంచి కిలో మీటర్ వరకు పెంచిందని వెల్లడించారు సీఈఓ సుదర్శన్ రెడ్డి. పోలింగ్ కేంద్రానికి కిలోమీటర్ వరకు పార్టీలు ప్రచారం చేయడానికి వీలు లేదని సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్నారు. పోలింగ్ సెంటర్స్ వద్ద ఇక నుంచి మొబైల్ ఫోన్స్ కోసం డిపాజిట్ ఫెసిలిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈనెల(జూన్) 26, 27 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ఃఒం, ఃఒక్షలకు ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇస్తోందని చెప్పారు. నేషనల్ లెవెల్ లీగల్ కాన్ఫరెన్స్ కోసం ముగ్గురు న్యాయవాదులకు శిక్షణ ఇస్తోందని అన్నారు. రూరల్‌లో 87శాతం, అర్బన్‌లో 67శాతం ఓటర్, ఆధార్ కార్డ్ లింక్ జరిగిందని సీఈఓ సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

### మూడెకరాల రైతులకు తొలుత
# రైతుభరోసా

మొదటిపేజీ తరువాయి..

భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.మొత్తం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. జూన్ 16న ఒక్క ఎకరా, అంతలోపు ఉన్న రైతులు 24 లక్షల 22 వేల 678 మంది రైతుల ఖాతాల్లో 8,12,63,26,111 కోట్ల రూపాయలు జమ చేశారు. 2 ఎకరాలు ఉన్న 17 లక్షల 2 వేల 611 మంది రైతుల ఖాతాల్లో 15,37,20,12,657 కోట్లు జమ చేశారు. మొత్తంగా 39.16 లక్షల ఎకరాలకుగానూ 2,349.83 కోట్లను తెలంగాణ ప్రభుత్వం అన్నదాతల ఖాతాల్లో జమ చేసింది. తెలంగాణ రైతు భరోసా పథకం లబ్ధిదారులు నగదు స్టేటస్ ను ఆన్‌లైన్ ద్వారా ఈజీగా తెలుసుకోవచ్చు.

### రాష్ట్రంలో సమగ్ర గోసంరక్షణ విధానం
# రూపకల్పన



మొదటిపేజీ తరువాయి..

మనోభావాలను గౌరవిస్తూ, గోసంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ పాలసీ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోసంరక్షణ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరైన వసతి, స్థలం లేకపోవడం వంటి కారణాలతో గోవులు తరచూ మృత్యువాత పడుతుండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.గోసంరక్షణ విధాన రూపకల్పన కోసం పశుసంవర్ధకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులతో కూడిన కమిటీని నియమించారు. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లోని గోసంరక్షణ విధానాలను అధ్యయనం చేసి, మన రాష్ట్రానికి అనువైన సూచనలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు.తొలిదశలో భాగంగా రాష్ట్రంలోని నాలుగు కీలక ప్రాంతాల్లో అన్ని హంగులతో కూడిన ఆధునిక గోశాలలను నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర శివారులోని ఎనికేపల్లి, పశు విశ్వవిద్యాలయం సమీపంలో విశాలమైన ప్రాంగణాల్లో ఈ గోశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వేములవాడ సమీపంలో కనీసం వంద ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భక్తులు మొక్కుబడిగా సమర్పించే కోడెలను కూడా ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించాలని తెలిపారు. గోసంరక్షణ కోసం ఎంత ఖర్చయినా ప్రభుత్వం వెనుకాడబోదని సీఎం హామీ ఇచ్చారు.



## తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు.

# బనకచర్లతో తెలంగాణకు నష్టం

**మొదటిపేజీ తరువాయి..**

అభ్యంతరాలున్నాయని ఇప్పటి వరకూ చెబుతూ వస్తున్న తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరో అడుగు ముందుకేసి అఖిలపక్షాన్ని ఆహ్వానించారు. రేపే అన్ని పక్షాల సమావేశం జరగనుంది. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు ఆహ్వానిస్తూ అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖలు పంపారు. బనకచర్ల ప్రతిపాదనకు తమ ప్రభుత్వం అభ్యంతరం చెబుతోందని.. ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్రానికి పలుసార్లు చెప్పామని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. " ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బంకచర్ల ప్రాజెక్టును నిర్మించాలని ప్రతిపాదించింది, ఈ ప్రతిపాదనలను భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖలు ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పించింది. ప్రాథమిక అధ్యయనంలో, ఈ ప్రాజెక్ట్ 1980 నాటి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ అవార్డు ,ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014ను ఉల్లంఘించినట్లు కనిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ నీటి హక్కుకు భంగం కలిగిస్తుంద"ని లేఖలో పేర్కొన్నారు.గోదావరి బంకచర్ల లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ%ఔా% జనవరి 22, 2025న కేంద్ర ఆర్థిక , జలశక్తి మంత్రులకు తాను లేఖ రాశానని ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను ఎంపీలకు పంపించిన లేఖలో వివరించారు.గోదావరి-బంకచర్ల అనుసంధాన పథకం %ణూ=% కేంద్రానికి అందలేదని, అయితే దానిని "ప్రస్తుత మార్గదర్శకాలు, ప్రస్తుత ట్రిబ్యునల్ అవార్డులు/అంతర్ రాష్ట్ర ఒప్పందాలు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం %ూూా=ూా%, 2014 కింద వివిధ నిబంధనల ప్రకారం" పరిశీలిస్తుందని హామీ ఇస్తూ, కేంద్ర జలశక్తి మంత్రి %జ=% పాటిల్ తనకు 2025 మే 28న సమాధానం ఇచ్చారని చెప్పారు.బుధవారం సాయంత్రం ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో జరిగే ఎంపీల సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్.. గౌరవ అతిథులుగా హాజరవుతారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులందరికీ ఆహ్వానం పంపారు. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టుపై తాము ఇప్పటికే అభ్యంతరాలను తెలిపామని... దీనిని ఎలా ముందుకు తీసుకెళ్లాలన్న దానిపైనే రేపు జరిగే సమావేశంలో చర్చిద్దాం అని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపాదించారు.బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణలో అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై అఖిల పక్ష సమావేశం పెట్టమని హరీష్‌రావ్ ఎప్పటి నుంచో అడుగుతున్నారు. అయితే ప్రభుత్వం దీనిపై అఖిలపక్ష సమావేశం పెట్టకుండా... అన్ని పార్టీల ఎంపీల సమావేశం ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎంపీలు లేరు కానీ ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలకు ఆహ్వానం అందింది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అన్ని పార్టీల ఎంపీలకు ఆంధ్ర చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పాలన్నదే వ్యూహంగా కనిపిస్తోంది. పార్లమెంట్ వేదికగా తెలంగాణ వాయిస్ వినిపించాలన్నది ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

**ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు**
**ఇది ప్రాజస్వామ్య సూత్రాలకు విరుద్ధం**
**మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి**
**ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు**

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం



వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు.హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

**మొదటిపేజీ తరువాయి..**

పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్



చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు. తాజాగా ఆ జాబితాలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా ఉన్నట్లు తేలింది. జగన్ చె÷-లలెలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు బయటపడింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అత్యంత గోప్యంగా షర్మిల మొబైల్స్ ట్యాప్ అయినట్లు తేలింది. షర్మిల కోసం కోడ్ భాష ఉపయోగించినట్లు సమాచారం. షర్మిల వాయిస్ రికార్డులు అయ్యాయని, ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్నకు (వైఎస్ జగన్) చేరినట్లు తెలుస్తోంది. షర్మిల ఎవరెవరితో మాట్లాడే వారో ప్రతీ ఒక్కరిపై నిఘా పెట్టినట్లు సమాచారం. షర్మిల దగ్గరి మనుషులను పిలిపించి ఓ సీనియర్ పోలీస్ అధికారి వార్నింగ్ ఇచ్చినట్లు గుర్తించారు. తన ఫోన్లు ట్యాప్ అవుతున్నట్లు అప్పట్లోనే షర్మిల గుర్తించారు. ఈ క్రమంలో తన ఫోన్లు ట్యాప్ విషయంలో షర్మిల వద్ద కీలక సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం వైజాగ్ ఎయిర్‌పోర్టులో ఫోన్ ట్యాపింగ్‌పై వైఎస్ షర్మిల స్పందిచనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్టేట్‌మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. అలాగే జడ్పీ చైర్‌పర్సన్ సరిత కూడా తన ఫోన్ ట్యాప్ అయ్యినట్లు తెలపడంతో ఆమె వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. తాజాగా ఏపీసీసీ చీఫ్ షర్మిల ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన పోలీసులు.. ఆమెకు నోటీసులు



పంపించే అవకాశం ఉంది. షర్మిలను కూడా సాక్షిగా పరిగణిస్తూ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో షర్మిల తెలంగాణలో ఉన్న సమయంలో ఆమె ఫోన్ ట్యాప్ జరగడం.. ఆమె కదలికలను అప్పటి ప్రభుత్వం ముందస్తుగానే తెలుసుకుని అరెస్ట్ చేయడం, అడ్డుకోవడం, హౌజ్ అరెస్ట్‌లు చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతే కాకుండా షర్మిల ఏయే రాజకీయ నాయకుడితో మాట్లాడుతుందన్న విషయాలతో పాటు వ్యక్తిగత కాల్స్‌ను ట్యాప్ చేసి జగన్‌కు సమాచారం అందించారనే అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో షర్మిల స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తే ఈ కేసులో మరికొన్ని కీలకమైన అంశాలు బయటపడే అవకాశం ఉంది. అయితే షర్మిలను జూబ్లీహిల్స్ పోలీసులు సాక్షిగా పెట్టి స్టేట్‌మెంట్ రికార్డు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# నేటినుండి టెట్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..**

జరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 66 కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. టెట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ ఇ.నవీన్ నికోలస్, ఐఏఎస్ ఈ మేరకు వెల్లడించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ మధ్యలో 9 రోజులు తెలంగాణ ప్రభుత్వం టెట్ నిర్వహిస్తుండగా ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 30వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. డీఎస్సీ పరీక్ష సెంటర్లను హైదరాబాద్‌లోనూ ఏర్పాటు చేశారు. కొన్ని తేదీల్లో ఒకే రోజు తెలంగాణ టెట్, ఆంధ్రప్రదేశ్ డీఎస్సీ ఎగ్జామ్ ఉండడంతో అభ్యర్థులు ఏదో ఒకటి వదులుకోవాల్సిన వాతావరణం కనిపిస్తోంది. కొంతమందికి హైదరాబాద్‌లో పరీక్ష కేంద్రాలు కేటాయించగా మరికొందరికి ఏపీలో ఇచ్చారు. ఈ నెల 20న ఎక్కువ మందికి అటు తెలంగాణ టెట్ పేపర్-1, ఇటు డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగాలకు ఎగ్జామ్ ఉండడం సమస్యగా మారింది.నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్-1, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగనున్నాయని అధికారులు వెల్లడించారు. జూన్ 18, 19, 24 తేదీల్లో (మొదటి షిఫ్టు), 28, 29, 30వ తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరుగనుండగా జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27వ తేదీల్లో పేపర్ -1 ఎగ్జామ్స్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు టెట్‌కు దరఖాస్తులను ఆహ్వానించగా 1.83లక్షల అప్లికేషన్లు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లుగా అధికారులు పేర్కొన్నారు.

# నాపై అసత్య, నిరాధార ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి..**

తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలు అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ సర్కారు తన చేతికానీతాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని దుయ్యబట్టారు.ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. చట్టాలను గౌరవించే వ్యక్తులుగా అక్రమంగా పెట్టిన కేసు విచారణకు కూడా హాజరై సహకరించామని గుర్తుచేశారు. ఆరు గ్యారెంటీలను, 420 హామీలను పూర్తిగా గాలికొదిలేసి ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదని మజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. అడ్డగోలుగా మాట్లాడితే బీఆర్ఎస్ శ్రేణులు కూడా చూస్తూ ఊరుకోబోరని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలనే దురుద్దేశంతోనే మరోసారి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ లొట్టపీసు కేసుతో ఒరిగేదేమీ లేదని కొట్టిపారేశారు. రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ అబద్ధాలు చెప్పడంలో పోటీపడుతున్నట్టు కనిపిస్తోందని, రాష్ట్రాన్ని నడిపించే సత్తా, సామర్థ్యం లేకపోవడంతోనే ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కుట్రలతో కాలం వెల్లదీసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయంగా పబ్బం కడుక్కునేందుకు చేసే ఇలాంటి దుర్మార్గపూరిత వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ వంటి నాయకులను కోర్టులకు ఈడుస్తామని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికైనా పరిపాలన పైన దృష్టి పెట్టి అటెన్షన్ డైవరేషన్ డ్రామాలను పక్కకు నెట్టాలని కేటీఆర్ హితవు పలికారు.

## అహ్మదాబాద్-లండన్ విమానంలో సాంకేతికి సమస్యలు

న్యూఢిల్లీ,జూన్ 17(సాక్ష్యం): దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియాలో వరుస ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ సంస్థకు చెందిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం ఇటీవల లండన్ వెళ్తుండగా అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఘటన మరవకముందే.. మరిన్ని విమానాల్లో సాంకేతిక లోపాలు బయటపడటం కలవరపెడుతోంది. తాజాగా అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లాల్సిన మరో విమానంలోనూ సాంకేతిక సమస్య ఎదురైంది. టేకాఫ్‌కు ముందే సమస్యను గుర్తించడంతో ఈ సర్వీసును రద్దు చేశారు. ఎయిరిండియా ఏఐ-159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం మంగళవారం మధ్యాహ్నం 1.10 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరాల్సి ఉంది. ఈ క్రమంలోనే విమానంలో తనిఖీలు చేస్తుండగా.. సాంకేతిక సమస్యను గుర్తించారు. దీంతో టేకాఫ్ నిలిపివేసి సర్వీసును రద్దు చేశారు. గత వారం నాటి విమాన ప్రమాదం తర్వాత లండన్‌కు వెళ్లాల్సిన తొలి షెడ్యూల్డ్ విమానం ఇదే కావడం గమనార్హం.జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఏఐ 171 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం క్షణాల వ్యవధిలోనే కుప్పకూలి దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒకేఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక విమానం నివాస సముదాయంపై పడటంతో మరో 33 మంది మృతి చెందారు. ఈ ఘటన తర్వాత ఎ171 ÷÷-లట్ నంబర్‌ను ఎయిరిండియా పక్కనబెట్టింది. దాని స్థానంలో ఏఐ 159 నంబరును వినియోగించింది. ఇప్పుడదే సిరీస్ విమానంలో సాంకేతిక సమస్య ఎదురైంది. మరోవైపు, ఈ ఘటన తర్వాత పలు ఎయిరిండియా విమానాల్లో సాంకేతిక లోపాలు గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ముంబయి వెళ్తున్న ఏఐ 180 విమానంలో సమస్య రావడంతో దాన్ని కోల్‌కతాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్

జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17(సాక్ష్యం): రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది..

# అక్రమంగా అమ్ముతున్న డిఫెన్స్ మద్యం పట్టివేత

## మాజీ ఆర్మీ ఉద్యోగి అరెస్ట్

హైదరాబాద్,జూన్ 17(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో డిఫెన్స్ మద్యం పట్టుబడింది. మల్కాజిగిరిలో 37 బాటిళ్లు, మేడ్చల్ లో 24 బాటిళ్ల మద్యంను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ ఆర్మీ పర్సన్ ను అరెస్ట్ చేశారు. ఎక్స్ ఆర్మీకి చెందినటువంటి ఇద్దరూ వ్యక్తులు రెండు చోట్ల మద్యం అమ్మకాలు జరుపుతున్నారు అనే సమాచారం మేరకు మల్కాజిగిరి ఏఈఎస్ ముకుంద రెడ్డి బృందం రెండుచోట్ల దాడి చేసి 37 డిఫెన్స్ మద్యం బాటిల్లను సీజ్ చేశారు. పట్టుబడినటువంటి మద్యం బాటిళ్లు కర్ణాటక చెందినవిగా గుర్తించారు. డిఫెన్స్ క్యాంటీన్ లో నెలవారీగా వచ్చే కోటాను కొంతమంది వద్ద బాటిల్లను కొనుగోలు చేసి ఎక్స్ సర్వీస్ మెన్ పురుషోత్తం యాప్రాల్ లో, ముప్పరపు సిద్దయ్య ఆర్మీ పర్సనల్ కౌకూర్ లో అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నట్లు ఏ ఎస్ బి ముకుంద రెడ్డి తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 75 వేలుగా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్స్ పట్టుకున్న వారిలో ఏఈఎస్ ముకుంద రెడ్డితో పాటు సీఐ భరత భూషణ్ డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డిలు సిబ్బంది ఉన్నారు. మద్యం బాటిల్ పట్టుకున్నటువంటి సిబ్బందిని ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ అభినందించారు. మేడ్చల్ ఈఎస్ పరిధిలో హర్యానాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేటువంటి లేబర్ వారు తీసుకొచ్చుకునేటువంటి మద్యం బాటిల్లను మేడ్చల్ సిఐ నవనీత ఏఈ ఎస్ మాధవయ్య డిటిఎఫ్ నర్సిరెడ్డిలు సిబ్బంది కలిసి వాహనాలు, బస్సులు నిలిపే ప్రాంతాల్లో తనిఖీలు చేసి 24 మద్యం బాటిల్లను సీజ్ చేసినట్లు మేడ్చల్ ఎక్సైజ్ సిఐ నవనీత తెలిపారు. పట్టుకున్న మద్యం బాటిల్లో విలువ రూ. 48 వేలుగా ఉంటుందని అంచనా వేశారు. మద్యం బాటిల్లను పట్టుకున్నటువంటి సిబ్బందిని సిఐని ఎక్సైజ్ సూపర్ రేటెండెంట్ ఎస్.కె ఫయాజుద్దీన్ అభినందించారు.

## బిజెపి మండల సంకల్ప సభ

దేవరకొండ: నేరడు గొమ్ము : జూన్ 17 (సాక్ష్యం)

నేరేడుగోమ్ము మండలం తిమ్మాపురంలో బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి . పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు శ్రీ డా:నాగం వర్షిత్ రెడ్డి ఆదేశాల మేరకు నేరేడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు నాగిళ్ళ ఆంజనేయులుఆధ్వర్యంలో శ్రీ భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ విజయ సంకల్ప



సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జి కేతావత్ లాలు నాయక్. పాల్గొనడం జరిగింది. లాలూ నాయక్ . మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా మనకు మన దేశానికి అందించిన సేవలను కృషిని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజెప్పాలి దిశ నిర్దేశిస్తూ కార్యకర్తలకు అందరికీ సూచించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోడ రాజు యాదవ్ జిల్లా కౌన్సిలర్ నెంబర్ గుండాల అంజయ్య ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయదాస్ చందేశ్వర్ . గిరిజన మోర్చా శంకర్ నాయక్ . మండల నాయకులు కేతావత్ లక్కు నాయక్ .రాము నాయక్ శ్రీమర్ల ఆంజనేయులు .గంట లింగయ్య. బోడ రాకేష్ కుమార్ యాదవ్. బోడ వంశీ యాదవ్. బోడ రామ్ చరణ్ తేజ యాదవ్. ఐతరాజు కొండల్. నాగిల్ల రమేష్ .నాగిళ్ల నవీన్ .శివ .యాదయ్య .శ్రీనయ్య. కమలా నాయక్ .బబ్లు నాయక్ .లస్కర్ నాయక్ . శక్రు నాయక్ .బూత్ అధ్యక్షులు కార్యకర్త బంధువులు పాల్గొనడం జరిగింది.

## లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

### కొత్త బ్రిడ్జిని ఉపయోగంలోకి తీసుకోవాలి
### సీపీఎం బృందం ధర్నా

మిర్యాలగూడ డివిజన్ జూన్ 17 (సాక్ష్యం న్యూస్)

ప్రభుత్వ సొమ్మును ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతున్నారని, లక్షలు వెచ్చించి లక్షణంగా బ్రిడ్జిని వదిలేశారని, వెంటనే ప్రజలకు ఉపయోగంలోకి వచ్చేలా



చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీతారాంపురం–బంగారుగడ్డకు వెళ్లే మార్గంలోరూ.20లక్షలతో ఏర్పాటు చేసిన కొత్త బ్రిడ్జిని సీపీఎం బృందం పరిశీలించి నిరసన వ్యక్తం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం సీతారాపురం, బంగారుగడ్డ ప్రజల సౌకర్యార్థం కోసం బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారని, ఆందులో రూ. 4లక్షలు ఖర్చు పెట్టి పిల్లర్లు వేశారని గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా ఇన్నాళ్లు వదిలేశారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.20లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. పాత పిల్లర్లపైనే కొత్తగా స్లాబ్ వేసి బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జి కూడా ఎత్తుగా నిర్మించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ బ్రిడ్జిపై రాకపోకల సాగించే విధంగా ఆప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో రాకపోకలు జరగక బ్రిడ్జి నిరూపయోగంగా మారిందన్నారు. బ్రిడ్జి ఎత్తుగా నిర్మించడం వల్ల ఆప్రోప్‌రోడ్డును ఏర్పాటు చేసినట్లయితే బ్రిడ్జికి ఇరువైపులా సమీపంలో ఉన్న ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉందని ఆవేధనవ వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కురిసినా, వరదలు వచ్చినా ఇండ్లలో నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆ ప్రోచ్‌రోడ్డు కోసం రూ.15లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారని వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డును ఏర్పాటు చేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, గునగంటి రామచంద్రు, భాస్కర్, షఫి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

కోదాడ జూన్ 17 (సాక్ష్యం )



కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రత్యేకంగా ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే పద్మావతి ఆయురారోగ్యాలతో రాష్ట్రంలోని ప్రజాపాలనలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### అధిక ఫీజులకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్ జూన్ 17( సాక్ష్యం న్యూస్ )

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ మండల విద్యాశాఖ అధికారి గారికి ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉ పాధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండల కేంద్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అధ్యం నిబంధనలు పాటించకుండా జీవో నెంబర్ 1, 92 ,41, ప్రకారం ఫీజులు తీసుకోవాలి ఆటస్థలం అర్హత కలిగిన టీచర్స్ మున్సిపల్ పర్మిషన్ ఫైర్ ఉండాలని చెప్తున్నాయి కానీ యజమాన్యం ఈ జీవోలను పట్టించుకోకుండా విద్యను వ్యాపారం చేస్తూ స్కూల్లో అధిక ధరలకు బుక్స్ యూనిఫామ్ టై బెల్టు షూ అమ్ముతున్న పరిస్థితి ఉ ందన్నారు కొన్ని పాఠశాలలకు గ్రౌండ్ లేకున్నా టెన్త్ వరకు పర్మిషన్ లేకుండా విరుద్ధంగా నడిపిస్తున్నారని అట్టి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. అలాగే అధికారులు పాఠశాలల పై పరవేక్షణ చేసి ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా




పాఠశాలలో అర్హత కలిగినటువంటి టీచర్స్ లేకుండా స్కూల్ నడుపుతున్నారని అలాగే తల్లిదండ్రులు విద్యార్థులు మోసపోకుండా పర్మిషన్ లేని పాఠశాల పేర్లను ప్రెస్ మీట్ పెట్టి తెలియజేయాలని అన్నారు ఇప్పటికైనా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు ఎస్ఎఫ్ఐ నాయకులు వికాస్ మైపాల్ ఉన్నారు

## నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

నర్సంపేట జూన్ 17 (సాక్ష్యం న్యూస్ ) : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రోడ్డు రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంగళవారం



పర్యటించారు. చెన్నారావుపేట మండలంలో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో సమావేశం అయ్యారు. నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారుల ఎంపిక రైతు భరోసా వంటి పథకాల అమలుపై చర్చించారు. మంత్రిని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు మంత్రి ని కలిశారు.

సామాజిక కార్యకర్త కంచే ఐలయ్య ను పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు.



కంచె ఐలయ్య సోదరుడు కట్టయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ సంఘాల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపా వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రామ గోని సుధాకర్ గౌడ్, మోకు దెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, మచ్చికరాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పంజాల రాజు గౌడ్, పాపాయిపేట గౌడ సంఘం నాయకులు గీతకార్మికులు పాల్గొన్నారు.

## సైన్స్ మనిషి కంచ కట్టయ్య జీవితం పలువురికి ఆదర్శనీయం

### రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్):

సైన్స్ మనిషి కంచ కట్టయ్య జీవితం పలువురికి ఆదర్శనీయమని రాష్ట్ర బీసీ




సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ప్రొఫెసర్ కంచ ఐలయ్య సోదరుడు కంచ కటయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రొఫెసర్ కంచ ఐలయ్యతో పాటు మృతుడు కంచ కట్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు.కంచ కట్టయ్య జీవితం చాలా గొప్పదన్నారు. గుండెకు సర్జరీ అయిన తర్వాత 46 సంవత్సరాలు ఒక స్టీల్ వాల్వ్ తో జీవించారంటే సైన్స్ చరిత్రలోనే గొప్ప విప్లవమన్నారు. ప్రజలందరూ మూఢనమ్మకాలను వీడనాడి కంచ కటయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నాటి నెహ్రూ నుండి నేటి రాహుల్ వరకు సైన్స్ గురించి తెలియజేస్తూ వారిని చైతన్య పరుస్తున్నారని తెలిపారు. వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కంచ కట్టయ్యకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ వీరన్న యాదవ్, ఇండియన్ ఓవర్సిస్ కాంగ్రెస్ సభ్యులు సుభాష్, కంపాటి వీరయ్య, ఓయూ జేఏసి నాయకులు కొంగళపాండు కురువ, కురుమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నడి రమేష్, వెంకట్ నాయక్, మేకల శివతోపాటు వివిధ జిల్లాల నాయకులు, నర్సంపేట నియోజకవర్గం, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ. 94 .16 కోట్ల రైతు భరోసా నిధులు జమ

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జూన్17(సాక్ష్యం న్యూస్) :




చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వంహారైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయంహాఅందిస్తున్నదని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో మంగళవారం సాయంత్రం వరకు లక్ష 29 వేల 542 మంది రైతు ఖాతాల్లో 94 కోట్ల 16 రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటన లో తెలిపారు జిల్లాలో 1,65 109 మంది రైతులకు 166 కోట్ల 33 లక్షల రూపాయల నిధులు విడుదల చేయుటకు గాను రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని తెలిపారు. మంగళవారం సాయంత్రం నాటికి లక్ష 29 వేల 542 మంది రైతు ఖాతాల్లో 94 కోట్ల 16 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని, మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

## బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు!!,

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన



మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్శి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## బడి పిల్లలకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ జూన్ 17 (సాక్ష్యం న్యూస్):

కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 150 డివిజన్ రెజిమెంటల్ బజార్ లోని హిల్ స్ట్రీట్ స్కూల్లోని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ విద్యే జీవితంలో విజయానికి మార్గం అని, చదువుకుంటేనే జీవితాలు బాగుపడతాయని అందుకే పేద



పిల్లలకు విద్యను అందించడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఇటీవలే ఎమ్మెల్యే పేద విద్యార్థులకు స్కూల్స్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైష్ణవి యాదవ్ పిల్లలకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో బడి పిల్లలు ఎమ్మెల్యే తో ఉ త్సాహంగా మాట్లాడారు పుస్తకాలు పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సమాజంలో మరింత మంది ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, మానవసేవే మాధవ సేవ అన్నారు ఎమ్మెల్యే శ్రీగణేష్. ఈ నాడు పేద పిల్లలకు సహాయం చేసి విద్యావంతులను చేస్తేనే వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఒక మెరుగైన సమాజం నిర్మించగలుగుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం

వరంగల్ జూన్ 17 (సాక్ష్యం న్యూస్ ) :

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా, ఏటూరునాగారం కు చెందిన చెన్న శ్రీనివాస్ – రాజమణిల కుమార్తె శ్రీ శాన్విక పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు చెన్న శ్రీనివాస్ – రాజమణి, నానమ్మ చెన్న లక్ష్మిల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా



సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 404వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్న శ్రీనివాస్, చెన్న రాజమణి, చెన్న లక్ష్మి, చెన్న శ్రీలత, చెన్న సునీత, చెన్న ప్రవీణ్, చెన్న లక్ష్మణ్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ డే పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్

మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 17 జూన్:

జిల్లాలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయుష్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ సంయుక్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో ఇంటర్నేషనల్ యోగ డే పోస్టర్ను కలెక్టర్ సంబంధిత ఆయుష్ డాక్టర్లు, డిఎంహెచ్వో శ్రీరాం తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్ యోగా సాధన సమితి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జూన్ 21 శనివారం ఉదయం 6.30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.. మండలాలలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యోగ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రైవేటు పాఠశాలల దోపిడి కనిపించడం లేదా...?

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ డివిజన్ జూన్ 17 (సాక్ష్యం న్యూస్)
నల్గొండ జిల్లామిర్యాలగూడ ప్రైవేటు పాఠశాలల లో ఫీజుల దోపిడి పెద్ద ఎత్తున జరుగుతున్నప్పటికీ కూడా విద్యాశాఖ యంత్రాంగానికి కనిపించడం లేదా అని మిర్యాలగూడలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు ఈ సందర్భంగా బీసీ యువజన



సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో విద్య వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతున్నప్పటికీ కూడా ప్రభుత్వ యంత్రాంగం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు విద్యా వ్యాపారాన్ని అరికట్టవలసినటువంటి విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారి పేద విద్యార్థులను ఆర్థిక శోభ గురి చేస్తున్నారు జిల్లా యంత్రాంగం స్పందించి మిర్యాలగూడలో విద్యా వ్యాపారాన్ని అరికట్టకపోతే మాత్రం ప్రభుత్వ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదవలేని దుస్థితి ఈ ప్రభుత్వ యంత్రాంగం తీసుకొచ్చిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి ఈరోజు మిర్యాలగూడలో లేకుండా పోయిందని కేవలం విద్యా వ్యాపారం మాత్రమే కొనసాగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పాఠశాలలో జరిగే వ్యాపారాన్ని తక్షణమే అరికట్ట పోతే మాత్రం పాఠశాలల ఎదుట ఆందోళనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అజయ్,గంగాధర్, ఇంద్ర, శంకర్, రమేష్, సైదులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే ఉత్తమ ఫలితాలు

### దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 17 :
రైల్వే ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పనిచేయడం వల్ల దక్షిణ మధ్య రైల్వే దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచి, ఉత్తమ ఫలితాలు సాధించిందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ 113వ జనరల్ కౌన్సిల్ సమావేశం సికింద్రాబాద్ లోని రైల్ కళారంగ్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జీఎం మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉద్యోగులు మరింత కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఎన్ ఎఫ్ ఐ ఆర్ జాతీయ కార్యదర్శి, దక్షిణ



మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ విధానం, కొత్త పెన్షన్ విధానాలను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పాత పెన్షన్ పద్ధతి అమలు చేసే వరకు తాము న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. 8వ పే కమిషన్ ప్రకటించిన కేంద్రం ఇప్పటివరకు దానికి చైర్మన్ ను ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. రైల్వేలో కార్మికులకు కనీస వేతనం 60 వేల రూపాయలు ఉండాలని, రైల్వేలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఈ సమావేశంలో తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జూన్ నెలాఖరున పదవీ విరమణ చేయబోతున్న జీఎం అరుణ్ కుమార్ ను ఎంప్లాయిస్ సంఘ్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, ఎంప్లాయిస్ సంఘ్ సంయుక్త కార్యదర్శి భరణి భాను ప్రసాద్, జోనల్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆంద్రుస్,భాను ప్రసాద్, జోనల్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆంద్రుస్, ఎజీఎస్ లు రుద్రారెడ్డి, రవూఫ్, దక్షిణమధ్య రైల్వే లోని అన్ని డివిజన్ల నుండి పెద్ద ఎత్తున ప్రతినిధులు పాల్గొన్నారు.

# భీచ్ రాజ్ పల్లి గ్రామం లో వైద్య శిబిరం

### వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భీచ్ రాజ్ పల్లి గ్రామం లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య




శిబిరం లో ముఖ్యం గా జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు మరియు బిపి, షుగర్ టెస్ట్ చేయడం జరిగింది. అదేవిదంగా మలేరియా మరియు డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది. ఈ శిభిరం లో 43మందిని పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపెర్వైసర్స్ సుదర్శన్, ఆచార్యులు,పల్లె దవాఖాన సిబ్బంది తరణి, ఏ ఎన్ ఎం ఎస్ చంద్రకళ,విజయ, ఆశాలు గణిత, మాధవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్

### ఆసుపత్రిలో మృతుడు రాజు(30)భౌతిక దేహానికి నివాళులు అర్పించినా ఎమ్మెల్యే డా మురళీ నాయక్

### ప్రమాదంలో గాయపడిన ఇద్దరీ పరిస్థితి విషమం గా ఉండడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలింపు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (సాక్ష్యం న్యూస్)



వేంనూర్ గ్రామం శివారు రేగడి తండా వద్ద గ్రానైట్ లారీ అశోక్ లాండ్ వాహనాన్ని ఢీకొట్టింది . ఈ ప్రమాదంలో రాజు (30)అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి...వారిని మహబూబాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు .విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఉన్న రాజు భౌతికయానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరు వ్యక్తులను హాస్పిటల్ వెళ్లి పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ గ్రానైట్ లారీ ఓవర్ లోడ్,మద్యం మత్తులో రావడం మూలంగా ఈ ప్రమాదం జరిగిందని.ఈ ప్రమాదనికి కారణమైన లారీ డ్రైవర్ పై క్వారీ యాజమాన్యం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఇక ముందు క్వారీల నుండి వచ్చే వాహనాలు అతివేగం,ఓవర్ వాహనాలై అధికారులు దృష్టిపెట్టాలని ఇలాంటి ప్రమాదాలు మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రమాదంలో మరణించిన రాజు కుటుంబానికి అండగా ఉంటానని అంతేకాకుండా ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులకు అండగా ఉ ంటానని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# జగన్ ప్రభుత్వంలోనే పుట్టగొడుగుల్లా అనర్హులకు తెల్లరేషన్ కార్డు..?

### బోగస్ కార్డుల పై నిఘా కరువైంది : జై స్వరాజ్ పార్టీ

### ఉద్యోగస్తుల కుటుంబీకులకు తెల్లరేషన్ కార్డులు ఏరివేత ఏది : డా" వారణాసి

### తల్లికీ వందనం పథకంలోను అనర్హులకు లబ్ధి : జై స్వరాజ్ పార్టీ

### అనర్హులకు ఆయా రకాల పింఛన్ ల ఏరివేత రక్షణలో "లంచాలలొల్లి"...

బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:
దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కసరత్తు చేపట్టింది.ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి " నాదెండ్ల మనోహర్ " ఇటీవల ఉ న్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించారు. కార్డు ఉండీ కొన్నేళ్లుగా సరకులు తీసుకోని వారి పై దృష్టి సారించారు.ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో జిల్లాల వారీగా ఇప్పటి వరకు సరుకులు పొందని వారి రేషన్ కార్డుదారులను గుర్తించారు.ఆహారభద్రత కార్డులను ఇబ్బడిముబ్బడిగా ధనవంతులకు కూడా పంపిణీ చేయడంతో సరుకులు తీసుకెళ్లడం లేదని నిర్ధారణకు వచ్చారు. వీరిని తొలగించడమా..? లేక కొనసాగించడమా..? అనే విషయమై మరొమారు మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.ఈ నేపద్యంలో మంగళవారం నాడు మంగళగిరిలో గల జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ " వారణాసి మురళీకృష్ణ " పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో వైసిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులకు వేలాది సంఖ్యల్లో తెల్ల రేషన్ కార్డులు పుట్టగొడుగుల్లా వెలిశాయన్నారు. తద్వారా అనర్హులకు పింఛన్లు,అనర్హులకు జగనన్న ఇండ్ల పట్టాలు,జగనన్న విద్యదీవెన,




అనర్హులకు ఆరోగ్యశ్రీ,అనర్హులకు ప్రభుత్వ భూములు వంటి మరెన్నో జగనన్న సంక్షేమ పథకాలలో లబ్ధిదారులుగా అనర్హులకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తవుతున్నప్పటికీ ప్రతి తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుడు పై ప్రత్యేక పరిశీలన ఏర్పాటు చేసి,అనర్హత కలిగిన జగనన్న అక్రమ తెల్ల రేషన్ కార్డులను గుర్తించి తక్షణమే రద్దు చేయాలంటూ జై స్వరాజ్ పార్టీ ఆదేశాల మేరకు ఆయన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.అలాగే భారతదేశంలోని ప్రతి వ్యక్తికి రేషన్ కార్డ్అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి.ఈ పత్రం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు లేదా అధికారం పై అందించబడుతుంది. రేషన్ కార్డ్గుర్తింపు కార్డును అందించడంతో పాటు భారత ప్రభుత్వం జారీ చేసిన ఆహారం,ఇంధనం లేదా ఇతర వస్తువులను రేషన్ పొందే హక్కును కూడా అందిస్తాయి. సబ్సిడీ ఆహార పదార్థాలు గోధుమ, బియ్యం,చక్కెర మరియు కిరోసిన్ కొనుగోలు చేసేటప్పుడు వీటిని ప్రధానంగా ఉపయోగిస్తారు.రేషన్ కార్డ్ వివరాలు పౌరుల గుర్తింపు మరియు నివాసానికి ముఖ్యమైన రుజువును అందిస్తాయి,ఇది నివాస ధృవీకరణ పత్రం,జనన ధృవీకరణ పత్రం,ఓటరు ఐ.డి.కార్డు మొదలైన వాటి తయారీకి దరఖాస్తు చేసుకోవడానికి రుజువుగా కూడా ఉ పయోగించబడుతుందన్నారు.ఇప్పటికైనాతెల్ల రేషన్ కార్డు ముసుగులో జరుగుతున్న అక్రమాల పై ప్రత్యేక నిఘా కమిటీ ఏర్పాటు చేసి తగుచర్యలు తీసుకోవాలంటూ ఆయన డిమాండ్ చేశారు.

# పల్లె దవాఖాన అందిస్తున్న సేవలపై ఎన్ హెచ్ ఎస్ ఆర్ సీ న్యూఢిల్లీ బృందం పరిశీలన

ఖానాపురం ( సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ జిల్లా ఖానాపురం ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశోక్ నగర్ -1 పల్లె దవాఖాన అందిస్తున్న వైద్యసేవలపై నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ న్యూఢిల్లీ బృందం పరిశీలన చేసింది. దేశంలో కొన్ని వైద్య ఉ పకేంద్రాలను ఎంపిక చేసి నాణ్యత వైద్య , అత్యుత్తమ సేవలు అందించిన సెంటర్లకు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా అశోక్ నగర్ వన్ సెంటర్ ను ఎంపిక చేసినట్లు వైద్య బృందం తెలిపింది. ఉప కేంద్రం ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలు గర్భిణీ స్త్రీల సేవలు ప్రసవానంతర సేవలు కుటుంబ నియంత్రణ సేవలు వ్యాధి నిరోధక టీకాలు , జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ,టిబి ,లెప్రసీ మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాకు ఫైలేరియా లాంటి కార్యక్రమాల మీద సేవలు అందుచున్న విధానాన్ని న్యూఢిల్లి బృందం స్థానిక వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య ఉప కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి, ప్రజలకు అందుతున్న నాణ్యత ఆరోగ్యసేవలు ,అమలవుతున్న తీరు గురించి స్థానిక వైద్యులను , ఏఎన్ ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆరోగ్య సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడానికి , అందించాల్సిన సేవల గురించి న్యూఢిల్లీ బృందం పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ,ఏం ఎల్ హెచ్ పి డాక్టర్ రాకేష్ ,నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ అర్చన నేషనల్ హెల్త్ మిషన్ డిస్టిక్ కోఆర్డినేటర్ అనిల్ కమ్యూని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. రాజయ్య ,ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి ,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ,ఏఎన్ ఎంలు సునీత ,రమాదేవి, రమ్య, విజయ, విజయ రాణి భార్గవి , హెల్త్ అసిస్టెంట్ ,రాంప్రసాద్ రెడ్డి ,గొడిశాల భాస్కర్ ఆశాలు భారతి, కవిత, కౌసల్య , శ్రీలత ,సుజాత, కావేరి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# చెరువు/ పూడిక మట్టితో ఉపయోగాలు

### సారవంతమైంది - చేనుకు సేవ - రైతుకు ఆదా

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్.17 (సాక్ష్యం న్యూస్):**
పూడిక మట్టి అనేది చెరువులు, నదులు మరియు ఇతర జలమయ ప్రాంతాలలో పేరుకుపోయిన మట్టి. ఇది అనేక విధాలుగా ఉ పయోగించబడుతుందని ముఖ్యంగా వ్యవసాయం మరియు పర్యావరణం కోసం పూడిక మట్టి చాలా ఉపయోగమని జిల్లా ఉద్యాన మరియు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న వివరించారు.

**పూడిక మట్టి ఉపయోగాలు:**
పంట దిగుబడిని పెంచుతుంది: పూడిక మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది మరియు దిగుబడిని పెంచుతుంది.

**నేల సారవంతం చేస్తుంది:**
పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం నేల యొక్క సారవంతతను పెంచుతుంది. ఈ మట్టి నీటిని నిల్వ చేయడానికి సహాయపడుతుంది, ఇది మొక్కలకు అవసరమైన తేమను అందిస్తుంది.



**రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తుంది:**
పూడిక మట్టిలో పోషకాలు ఉండటం వలన, రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు.

**పర్యావరణానికి సహాయపడుతుంది:**
పూడిక మట్టిని ఉపయోగించడం వలన, రసాయనిక ఎరువుల వల్ల కలిగే పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

**నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతుంది:**
పూడిక మట్టిని చెరువులలో నుండి తొలగించడం వలన, వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.

**పంటల చీడపీడల బారి నుండి కాపాడుతుంది:**
సూక్ష్మ పోషకాలు (జింక్, ఐరన్, మాంగనీస్, కాపర్, బోరాన్) చీడపీడల బారి నుండి మొక్కలను కాపాడుతాయి.

**మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది:**
పూడిక మట్టిలో ఉండే సేంద్రియ పదార్థం మట్టి ఆకృతిని మెరుగుపరుస్తుంది, దీని ద్వారా మొక్కల వేర్లు బాగా పెరుగుతాయి.

**మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది:**
పూడిక మట్టిలో ఉండే సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి.

**చెరువు మట్టితో ప్రయోజనాలు:**
ఈ మట్టితో చెరువు నిండుతుంది. వేసవిలో నీళ్లు తక్కువగా ఉండడం వల్ల ఈ మట్టిని పూడిక తీయడం వల్ల మళ్లీ వచ్చే ఏడాది చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎక్కువ నీళ్లు నిలిచే అవకాశం ఉ ంటుంది. తద్వారా నీటి లభ్యత పెరుగుతుంది.

**పూడిక మట్టితో పుట్టెడు లాభాలు ...**



తదితర పోషకాలు పూడిక మట్టిలో ఉ న్నాయని పరిశోధనలో తేలింది. పూడిక మట్టి వాడకం వలన 50శాతం రసాయనిక ఎరువుల వినియోగం తగ్గును.చేనుకు చేవ చెరువుమట్టి. చెరువులలోని సారవంతమైన మట్టిలో ఎన్నో పోషకాలు ఉంటాయి.

పూడిక మట్టి పెరుగుతున్న మొక్కలకు పోషకాలను అందిస్తుంది. ఎందుకంటే ఈ మట్టి ప్రాంతం మొక్కలు పెరగడానికి అవసరమైన కార్బన్ మరియు నైట్రోజన్ అణువులను అందించడం ద్వారా ప్రధాన జీవ పోషకాల సైక్లింగ్‌ను చేస్తుందని వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలలో బీజేపీ

### గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జూన్ 17 (సాక్ష్యం న్యూస్ ) :
రాబోయే స్థానిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి తెలిపారు. నల్లబెల్లి బిజెపి మండల అధ్యక్షులు తడక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు పొరిక బద్రు, మహమ్మద్ ఆలీ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నునావత్ సిక్య నాయక్,పొన్నాల లింగారెడ్డి, ఈర్ల రాజు, పొన్నాల కిషన్, మునిసాల శివ,గుగులోతు నరసింహ,గుగులోతు బాలు,మాలోతు మోతిలాల్,పరికి సాగర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రవేశపెడుతున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను,గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ ,బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి ఏ విధంగా మోసం చేశాయో ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తూ అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు.



## ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టుల అణచివేత

**పాక్ దుర్నీతిని ప్రపంచదేశాలకు వివరించాం**
**భారత్ చర్యలను సమర్థించిన పలు దేశాలు**
**దౌత్యపరమైన విజయం సాధించామన్న ఎంపి మాధుర్**

అంబేద్కర్ కోనసీమ,జూన్ 17(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్‌ని ప్రారంభించి టెర్రరిజం అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశిధరూర్ నేతృత్వంలో గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, యునైటెడ్ దేశాలను సందర్శించారు. ఈ బృందంలో ఎంపీ హరీష్ బాలయోగి కూడా ఉన్నారు. ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మీడియాతో ఆయన మాట్లాడారు. ఐదు దేశాలతో దౌత్యపరమైన చర్చలు జరిపినట్లు వెల్లడించారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆ దేశాల ప్రతినిధులకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ ధన్యవాదాలు తెలిపారు. మే 24వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు వివిధ దేశాల్లో తాము పర్యటించామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ వెల్లడించారు. యునైటెడ్ నేషన్స్ పర్యటన అనంతరం ఇండియాకు చేరుకున్నామని తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదామని ఆయా దేశాలకు తాము వివరించామని అన్నారు. పాకిస్థాన్ మిలటరీ బేస్ క్యాంప్‌నకు ఇబ్బంది లేకుండా టెర్రరిస్టులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని భారత బలగాలు దాడులు చేశాయని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఈ పర్యటన చేశామని చెప్పారు. న్యూయార్క్ 9/11 టెర్రరిస్ట్ దాడులను జ్ఞాపకం చేసుకుని, టెర్రరిజాన్ని అంతం చేయాలనే విషయాన్ని ఆయా దేశాల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేశామని అన్నారు. తాము పర్యటించిన ప్రతి దేశంలో భారతదేశానికి మద్దతు లభించిందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ గుర్తుచేశారు. ÷్రరరిజానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఐదు దేశాల ప్రతినిధులకు భారతదేశం అండగా ఉంటుందని చెప్పామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. యుద్ధం పరిష్కారం కాదు కానీ టెర్రరిజం అంతం చేసే ప్రణాళికలకు అందరూ సహకరిస్తున్నారని అన్నారు. భార్య బిడ్డల ముందు పహల్గామ్‌లో భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపడం నీచమైన చర్య అని... దీనినే ప్రపంచ దేశాలకు తెలియజేశామని చెప్పారు. ఇండియాతో కలసి రావటానికి ప్రపంచ దేశాలు మొగ్గు చూపాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టామని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. పాకిస్థాన్ చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలకు తెలియజేశామని... వాస్తవాలను అందరూ గ్రహించారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో సామాన్యులకు, పౌరులకు ఎలాంటి హాని జరగలేదని గుర్తుచేశారు. పక్క ప్రణాళికతో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశం తనకు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇద్దరు రైతుల ఆత్మహత్య

**పరామర్శించిన మాజీమంత్రి విడుదల రజనీ**

గుంటూరు,జూన్ 17(సాక్ష్యం): పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలో ఒకే రోజు ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.. తూబాడులో రైతు గోపాలరావు, నాదెండ్లలో రైతు ఆదినారాయణ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి విడదల రజిని.. పొగాకు మిర్చి సాగుతో నష్టాలతో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు.. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకోవడం లేదని ÷ర్ అయ్యారు.. మిర్చి రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్.. గుంటూరు మిర్చియార్డుకు వెళ్లారు. పొగాకు రైతుల కష్టాలపై పొదిలి పర్యటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల కష్టాలను ఎప్పుడైనా ప్రభుత్వం పట్టించుకుందా..? అని నిలదీశారు.. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్ చేశారు ..

## ఇరాన్‌తో సంబంధాలు..ఇజ్రాయిల్‌కు మద్దతా

**కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు**

విజయవాడ,జూన్ 17(సాక్ష్యం): ఇరాన్‌తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయి.. కానీ, ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోందని, ఇదీ దారుణం అని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన వివిధ అంశాలపై స్పందించారు.. పెహల్గామ్ లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రజలకు వివరించడానికి వారం రోజులు ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నాం.. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల స్థావరాలపై దాడిచేసి ధ్వంసం చేసింది.. మరి, పాకిస్థాన్, ఇండియా మధ్య యుద్ధం ఆపింది నేనే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నాడు.. దీంతో, కేంద్రం ఏదో దాస్తుంది అనే అనుమానం కలుగుతుందన్నారు.. ఇజ్రాయిల్, ఇరాక్ మధ్య యుద్ధాన్ని కూడా ఆపుతామంటూ ట్రంప్ ప్రకటించారని గుర్తుచేశారు.. ఇక, గతంలో ఇందిరా గాంధీ ఎమ్జంగ÷న్సీని గుర్తు చేసుకోవాలి.. నాటి పరిస్థితికంటే మరింత దారుణమైన పరిస్థితులు ఇప్పుడు వచ్చాయని విమర్శించారు బీవీ రాఘవులు.. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్న ఆయన.. ఇరాన్.. ఇజ్రాయిల్‌పై దాడి చేసింది.. ఈ యుద్ధం తీవ్రమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దెబ్బతగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. యుద్ధం నుండి వెనక్కి తగ్గాలని ఇజ్రాయిల్ పై ఒత్తిడి తీసుకుని రావాలని సూచించారు.. ఇజ్రాయిల్ కి భారత్ మద్దతు ఇస్తోంది.. ఇదీ దారుణం అన్నారు.. ఇరాన్ తో మన దేశానికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తుచేశారు.. ఇజ్రాయిల్ దాడిని భారత్ ఖండించాలి.. ఇప్పటికే 10శాతం క్రూడాయిల్ ధరలు పెరిగాయి.. భారత్ ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అయితే, అమెరికా చెప్పిన విధంగా ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.. పార్లమెంట్ సమావేశాలు వేసి ఈ అంశాలపై చర్చించాలి.. పార్లమెంట్ ముందు ప్రకటన చేయడం అంటే అది ప్రభుత్వ ప్రకటనగా భావిస్తాం.. పార్లమెంట్ మీద ఇంకా నమ్మకం పోలేదన్నారు.

## సొంత నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేదు

తిరుపతి,జూన్ 17(సాక్ష్యం): కుప్పం ఘటన తీవ్ర కలకలం రేపింది.. అయితే, కుప్పం ఘటన చాలా బాధాకరం అని మాజీ మంత్రి ఆర్కే రోజా ఆవేదన వ్యక్తం చేశారు.. సీఎం చంద్రబాబు నియోజకవర్గంలోనే మహిళపై ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్రంలో మహిళల భద్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతిరోజు మహిళలపై.. చిన్నారులపై దాడులు, అత్యాచారాలు చేయడం.. చెట్టుకు కట్టేసి కోట్టడం జరుగుతున్నాయి.. ఇన్ని దారుణాలు దేశంలో ఇంకే రాష్ట్రంలో అయినా జరిగాయా?? అని ప్రశ్నించారు.. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివర రోజు అన్న సీఎం చంద్రబాబు ఇప్పుడేం సమాధానం చెబుతాడని నిలదీశారు. నీ సొంత నియోజకవర్గంలోనే మహిళను చెట్టుకు కట్టేసి కొడుతుంటే మీరేం చర్యలు తీసుకున్నారు.. అని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నేత ఆ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టాడు.. ఆ తెలుగుదేశం పార్టీకి నేతకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది చంద్రబాబు అన్నా.. హోమ్ మంత్రి అన్నా.. వారి పార్టీ కార్యకర్తలకే భయం లేదని విమర్శించారు.. ఎంత హింస చేస్తే అంత మంచి పదవి అని.. లోకేష్ చెప్పడంతో అంతా రెచ్చిపోతున్నారని ఆరోపించారు. అనంతపురంలో 14 మంది టీడీపీ నేతలు 14 ఏళ్ల అమ్మాయిని రేప్ చేస్తే ఎవరు పట్టించుకోలేదు? కనీసం పరిటాల సునీత ఆ అమ్మాయి పరామర్శించలేదు.. కుప్పంలో కూడా మహిళలు ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదు.. హోం మంత్రికి ఎంత అహంకారం ఉంటే బాధితురాలిని వీడియో కాల్ ద్వారా పరామర్శిస్తుందన్ని ÷ర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత.. ఇలా మొత్తం ప్రభుత్వం ఫెయిల్యూర్ అని రోజా మండిపడ్డారు..

# సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత

**గ్రామస్థాయిలో కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు**

**15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి**

**ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించండి**

**ప్రణాళిక శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,జూన్ 17(సాక్ష్యం): రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు.



ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ @2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ఎ÷-లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. అలాగే.. సర్క్యూలర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఏపీలో ఇకపై ఎ÷-లాస్టిక్ రహిత నగరాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ లోగా ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, 4 ప్రధాన నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా అరికట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగ్స్ వినియోగం పెంచాలని సూచించారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

**సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్**
**ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు**

అమరావతి,జూన్ 17(సాక్ష్యం): గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ది కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం.

ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయాలు కోసం బనకచర్లపై



విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు.

అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు.దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, భీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

## బెట్టింగ్ అప్పులతో చనిపోయిన వ్యక్తికి పరామర్శలా?

- **కూటమి ప్రభుత్వానికి సంబంధం ఏమిటి**
- **జగన్ తీరుపై ధూళిపాళ్ల మండిపాటు**

అమరావతి,జూన్ 17(సాక్ష్యం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై పొన్నూరు ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వల్లే బెట్టింగ్‌లో పాల్గొని కోట్లాది రూపాయలు కోల్పోయిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోతే తమ ప్రభుత్వానికి సంబంధమెంటనీ ప్రశ్నించారు. మంగళవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన ఈ ఘటనకు ప్రభుత్వ వేధింపులు ఎలా కారణమవుతాయని నిలదీశారు. సత్తెనపల్లి పర్యటన దేనికోసమో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. నటనలో జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు. జగన్ ప్రజల మీద ఇంకా దండయాత్ర చేస్తూనే ఉన్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. జగన్ తెరలేపిన రాజకీయ శవయాత్రకు తొలి ముద్దాయి ఆయనే అని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్, జగన్ అసత్యాలు ప్రేరేపించటం వల్లే నాగమల్లేశ్వరరావు కోట్లాది రూపాయలు బెట్టింగ్‌కు పాల్పడ్డారని చెప్పారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదనే అక్కసు, కోపం ప్రజలపై జగన్ వెళ్లగక్కుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇకనైనా తన పద్ధతి మార్చుకోకుంటే తాము ఇంకా నష్టపోతామని వైసీపీ నేతలు గ్రహించాలని అన్నారు. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే కూటమి ప్రభుత్వం అసాంఘిక శక్తులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని కోరారు. వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా జగన్ తన అరాచకత్వం ఇంకా వీడటం లేదని మండిపడ్డారు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్.మహిళలు ఓట్లు వేయలేదని, ప్రజలు తనకు ప్రతిపక్ష హోదా కల్పించలేదనే అక్కసుతోనే జగన్ వ్యవహరిస్తున్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. నేరప్రవర్తన ఉన్నవారిని జగన్ ప్రోత్సహిస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. జగన్ తన హయాంలో ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని నడిపారని ఆరోపించారు. జగన్ తన తీరుని ప్రశ్నించినా, పోరాడినా, విభేదించినా అక్రమ కేసులు బనాయించటంతో పాటు ప్రాణాలు హరించేలా వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రజాసమస్యలపై మాట్లాడాల్సిన జగన్ కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటం దేనికి నిదర్శనమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన

**పరిమిత సంఖ్యలో రావాలని పోలీసుల ఆంక్షలు**

గుంటూరు,జూన్ 17(సాక్ష్యం): నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు.. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పర్యటించేందుకు వెళ్లనున్నారు. ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పల్నాడు



జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల చేరుకుంటారు.. అక్కడ ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.. అనంతరం మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.. అయితే, పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు.. పోలీసుల ఆంక్షలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. సత్తెనపల్లిలో జగన్ పర్యటించి తీరుతారని స్పష్టం చేశారు వైసీపీ నేతలు.. దీంతో, వైఎస్ జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. మరోవైపు, రేపు జగన్ పర్యటనకు భారీగా వైసీపీ కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.. కాగా, వైఎస్ జగన్ పర్యటనపై వైసీపీ నేతలు జిల్లా పోలీసుల్ని అనుమతి కోరారు.. అయితే, భారీగా జనం వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు .. వైసీపీ నేతలు అడిగిన విధంగా అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే రావాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. దీంతో మాజీ సీఎం వైఎస్ జగన్.. పల్నాడు జిల్లా పర్యటనపై ఉత్కంఠ కొనసాగుతోంది..

# కుప్పంలో ఓ మహిళ పట్ల అమానుషం

**బాకీ వసూలు కోసం చెట్టుకు కట్టేసి హింస ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం**

**వెంటనే చర్యలకు ఎస్పీకి ఆదేశం**

అమరావతి,జూన్ 17(సాక్ష్యం): అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. స్వయంగా సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలోనే ఈ ఘటన జరిగింది. దీనిపై వచ్చిన కథనాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సీఎం ఆదేశించారు. అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. మహిళను మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులు చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించారు. ఈ ఘటనపై మంగళవారం ఓ దినపత్రికలో రావడంతో ఈ విషయంపై జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జిల్లా ఎస్పీ తెలియజేశారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా పోలీసులు చూడాలన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, వారి వివరాలను జిల్లా అధికారులకు అందజేయాలని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే బాధితులకు ఎందుకు అప్పులు అయ్యాయి అనే విషయాన్ని సేకరించి సీఎం పేషీకి పంపించాలని ఆదేశాలిచ్చారు. ఈ విషయంపై చిత్తూరు జిల్లా కలెక్టర్‌తోనూ సీఎం మాట్లాడి.. ఘటన వివరాలు పంపాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా.. కుప్పం మండలం నారాయణపురానికి చెందిన మునికన్నప్ప దగ్గర అదే గ్రామానికి చెందిన తిమ్మరాయప్ప మూడేళ్ల క్రితం రూ.80 వేలు అప్పు తీసుకున్నాడు. అయితే అప్పు తీర్చలేక తిమ్మరాయప్ప తన భార్య, పిల్లలను గ్రామంలోనే వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో చేసేదేమీ లేక భార్య శిరీష కూలీ పనులు చేస్తూ పిల్లలను పోషించుకుంటూ అప్పులు తీరుస్తోంది. అయితే సకాలంలో అప్పు చెల్లించలేదని మహిళ పట్ల మునికన్నప్ప, అతని కుటుంబసభ్యులు దారుణంగా వ్యవహరించారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. విషయం తెలిసిన పోలీసులు మునికన్నప్ప, అతడి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశారు. అప్పు తీర్చలేదని కుప్పంలో ఓ మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేయడం అమానుషమని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. సభ్య సమాజం తల దించుకొనే దుశ్చర్య ఇది అంటూ వ్యాఖ్యలు చేశారు. కన్న కొడుకు ముందే తల్లికి జరిగిన ఘోర అవమానమన్నారు. సాటి మహిళగా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఇలాంటి అమానవీయ ఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాలని.. ఆ మహిళకు జరిగిన అవమానానికి బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

## ఎర్నేని బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు




**కోదాడ జూన్ 17 :** నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ తోనే సాధ్యం అని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం పట్టణం లోని శకుంతల థియేటర్ సెంటర్ లో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలే కుటుంబంగా చూసుకుంటున్న నాయకురాలు ఉత్తం పద్మావతి అన్నారు. పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండం వెంకటేశ్వర్లు, కాజా, మైనుదీన్, రావెళ్ల కృష్ణారావు, వేమూరి విద్యాసాగర్, ఆవుల రామారావు, కారింగుల అంజన్ గౌడ్, గంధం పాండు, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్, దేవమణి, రహీం, శత్రుఘ్న, ఖాజా గౌడ్, కర్రీ సుబ్బారావు, సుధాకర్, సయ్యద్ బాబా పాల్గొన్నారు.


## నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు




**కోదాడ మే 17:** స్థానిక నయా నగర్ లో కోదాడ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుయేసయ్య ఆధ్వర్యంలోఎమ్మెల్యే ఉత్తం పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి ఉన్నత పదవులు అలంకరించి కోదాడ పట్టణానికి ఇంకా అభివృద్ధి పదంలో నడిపించి ప్రజలను మనలను పొందుకొని వర్ధిల్లాలని అన్నారు వారి కొరకు పాస్టర్లు నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నియోజకవర్గ నాయకులు కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్ గంధం పాండు క్రైస్తవ నాయకులు రాజేష్ ప్రభుదాస్ పాల్గొన్నారు

## బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

– అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు





**కోదాడ జూన్ 17 (సాక్ష్యం )** బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణ అభివృద్దే ముఖ్య లక్షంగా ఎంచుకొని కోదాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో కోదాడను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముందంజలో నిలబెడుతున్నారని కొనియాడారు. వేడుకల్లో బొలిశెట్టి కృష్ణయ్య, వి రవి, ముత్తినేని సైదులు, ఆకారపు రమేష్, వెంకటరమణ, బరపటి శంకర్ రావు, పుల్లూరి వెంకటేశ్వర్లు, సాయి, పాండు, ఖాసి, వివీజే రమేష్, మల్లారెడ్డి, దొంతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు



**నర్సంపేట జూన్ 17(సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి 3176 ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని తెలిపారు. మరో 3,000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇండ్ల నిర్మాణానికి మొరం(మట్టి) సమస్య లేకుండా లబ్దిదారులు తహసీల్దార్లకు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేస్త్రిలు లబ్దిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా లబ్దిదారులకు, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వెంట వెంటనే విడతల వారీగా బిల్లులు మంజూరు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

## వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ



**వరంగల్ ,జూన్ 17( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓ కి తెలియపరచగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్ జేయూ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

### రాష్ట్ర సరిహద్దుల్లో ఘనంగా

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు



**కోదాడ జూన్ 17 (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ రాష్ట్ర సరిహద్దులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొత్త పాత నాయకులు అంటూ తేడా లేకుండా అందరూ సమిష్టిగా కృషిచేసి వచ్చే ఎన్నికల్లో కోదాడ మండలం ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ పాండురంగారావు,మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతరామ్ రెడ్డి, తొండపు సతీష్ పిఎసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, నల్లజాల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, శేషు,నాయకులు బెంజిమెన్ ,శరభయ్య, రంగారావు, కొత్త గురవయ్య, పాలకి సురేష్, సాదినేని అప్పారావు, శివరాం, ఇర్ల నరసింహారెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఎస్ కాలేజీలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 17( సాక్ష్యం)** కోదాడ ఎం ఎల్ ఏ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఎం ఎల్ ఏ పద్మావతి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంభంపాటి శ్రీను, కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ, మైనం రామయ్య, నాయకులు నెమ్మది సురేష్, పాలడుగు సంజీవ్, గంధం జాని, గజ్జి మస్తాన్, డేగల విజయ్ తదితరులు పాల్గొన్నారు .

## అల్వాల్ డివిజన్‌లో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్





**అల్వాల్ సర్కిల్ జూన్ 17 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్ తెలుగు తల్లి విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ తో కలిసి శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్, స్టాఫ్ తో కలిసి నోట్



బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను అందజేశారు ఈ కార్యక్రమంలో నంది కంటి శ్రీధర్, రమేష్, అల్వాల్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు!

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సుదర్శన్ గౌడ్!




**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కోటర్సలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని యోగక్షేమాలు మరియు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డిని ఘనంగా శాలువతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ సన్మానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచిసుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బండారి గంగాధర్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్, జంగం వెంకటేష్, ఉష గోనిశంకర్, కమలాపూల్ సింగ్, తదితరులు కలిశారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**దేవరకొండ: నేరడుగొమ్ము: జూన్ 17 (సాక్ష్యం)** నేరడుగోమ్ము మండలం. తిమ్మాపురం చెంచుకాలనీలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి. ఆకస్మిక చేశారు. ఐటీడీఏ నుండి మంజూరైన ఇండ్లను . అంగన్వాడి స్కూల్ లను తనిఖీ చేశారు. చెంచుల స్థితిగతుల గురించి. వాళ్ల జీవనోపాధి గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో. కలెక్టర్ ఇలా త్రిపాటి. ఎమ్మార్వో. ఎండిఓ. హౌసింగ్ పీడీ. నాయకులు. బసవ రెడ్డి. సురేందర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటయ్య. చెంచు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

### ముదిరాజ్ సంఘ ఆధ్వర్యంలో

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 17 (సాక్ష్యం)** పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లోని శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో కోదాడ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్, నియోజకవర్గ కన్వీనర్ ముసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి దివ్యాంగులకు మిఠాయిలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు అల్లి వీరబాబు, మూసి మట్టయ్య, సాగర్ల నాగేశ్వరరావు, చిలక రమేష్, పిల్లుట్ల లక్ష్మయ్య, వేముల శ్రీనివాస్, నరసింహారావు, సత్యనారాయణ, కే రామారావు, మల్లయ్య, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ డిగ్రీ నోటిఫికేషన్ విడుదల




**నర్సంపేట జూన్ 17 ( సాక్ష్యం న్యూస్ )** డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ బిఏ, బీకాం, బిఎస్సి, కోర్సుల్లో 2025-2026 విద్యా సంవత్సరంకు గాను ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసినట్టు నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, మరియు కోఆర్డినేటర్ డాక్టర్ వి. పూర్ణచందర్ సోమవారం సమావేశంలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13 వరకు అని తెలిపారు. ఇతర వివరాలకు స్టడీ సెంటర్ సెల్ నెంబర్ 7382929577ను సంప్రదించాలన్నారు.

### ఆర్మీ జవాన్ సింగిరెడ్డి

## మధుసూదన్ రెడ్డికి ఘనంగా గ్రామస్తులు సన్మానం!




**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మొన్న జరిగిన ఆపరేషన్ సింధూరులో పాల్గొని బుధవారం సొంత గ్రామమైన పెద్ద గొట్టిముక్క గ్రామానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ లో వారికి ఘనంగా స్వాగతం చెప్పి శాలువతో సన్మానించడం జరిగింది . అనంతరం ఆపరేషన్ సింధూర్ లో చనిపోయిన అమర జవాన్లకు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాదళ్ళ శ్రీనివాస్ పార్థివదేహానికి పూలమాల నివాళులు అర్పించిన ఎమ్మెల్యే




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 17 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ మండల కేంద్రంలోని పర్వతగిరి గ్రామకి చెందిన యాదళ్ళ శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించడంతో వారి యొక్క పార్థివ దేహానికి పూలమాలవేసే ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## జర్నలిస్టు కుటుంబానికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ

### - రూ.35 వేలు ఆర్థిక సహాయం అందజేత



**హైదరాబాద్,జూన్ 17:(సాక్ష్యం న్యూస్)** అనారోగ్యంతో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యుడు పెంటూకర్ శ్రీనివాస్ కుటుంబాన్ని సొసైటీ అధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ లు మంగళవారం పరామర్శించారు. మల్కాజ్ గిరి లోని వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబాకి ఆర్థిక సహాయం కింద మామిడి సోమయ్యతో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, పలువురు సొసైటీ సభ్యులు చేసిన 35 వేల రూపాయలను మామిడి సోమయ్య.. దివంగత శ్రీనివాస్ భార్య అర్పన కు అందజేశారు. దాదాపు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన శ్రీనివాస్ ఆర్థికంగా ఏ మాత్రం ఎదగక పోగా..పైగా ఒక పత్రిక నడిపేందుకు పెట్టుబడి కోసం, కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం సొంతింటిని అమ్ముకోవడం బాధాకరమని మామిడి సోమయ్య అన్నారు. భార్య, ఉన్నత చదువులు చదువుకుంటున్న ఇద్దరు కూతుళ్ళతో కలిసి పదహారేండ్లుగా కిరాయి ఇంట్లో ఉంటున్నారని తెలిపారు. జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్ళతరబడి జర్నలిస్టుగా పనిచేస్తున్న శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేక ఆర్థికంగా అత్యంత ధీనస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ప్రభుత్వం గానీ, అటు యాజమాన్యాలు గానీ జర్నలిస్టుల సంక్షేమ పట్ల ఎంత మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం కొన్నేళ్ల నుంచి ఇస్తున్న లక్ష రూపాయల సహాయమే నేటికీ ఇస్తున్నారని, ఈ సహాయాన్ని కనీసం 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టుకు ఎమ్మెల్యే రాజాసింగ్, టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ



**హైదరాబాద్, జూన్ 17: (సాక్ష్యం న్యూస్)** మహబూబ్ నగర్ జిల్లాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు దాసరి నర్సింహా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు పద్మనాభరావులు మంగళవారం గోషామహల్ శాసన సభ్యులు రాజసింగ్ తో కలిసి పరామర్శించారు.అపస్మారక స్థితిలో ఉన్న నర్సింహా ఆరోగ్య పరిస్థితిని వారు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మహబూబ్ నగర్ లో చాలా కాలం ప్రజాశక్తి, మన తెలంగాణ తదితర పత్రికల్లో రిపోర్టర్ గా పని చేసిన నర్సింహా ఇటీవల బైక్ పై వెళుతుండగా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతని తలకు బలమైన గాయమై రక్తం గడ్డకట్టడంతో కోమాలోకి వెళ్లాడు. నర్సింహా ను పరామర్శించిన జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అతని కుటుంబానికి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేశారు.

## గ్రామాలలో లోకల్ ఎలక్షన్స్ సందడి షురూ

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లో అంతర్గత విభేదాలు

**అచ్చాకుల. జూన్ 17 (సాక్ష్యం న్యూస్)**మండలంలోని వివిధ గ్రామాలలో లోకల్ బాడీ ఎలక్షన్స్ సందడి మొదలైంది. లోకల్ బాడీ ఎలక్షన్స్ త్వరలో నిర్వహిస్తామని ఇటీవల మంత్రులు ప్రకటించారు. అవసరమైతే ఈనెల ఎన్నికల నోటిఫికేషన్, వచ్చేనెల లోకల్ బాడీ (ఎంపీటీసీ, జెడ్పిటిసి )ఎన్నికలు నిర్వహిస్తామనే వార్తలు వివిధ దినపత్రికలలో రావడంతో గ్రామాలలో ఉన్న వివిధ పార్టీల రాజకీయ నాయకులు రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. మొదట ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో మండలంలోని వివిధ గ్రామాలలో రాజకీయ నాయకులు ఇప్పటినుంచే ఎవరిని నిలబెట్టాలని ఆలోచనలు చేస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని నియోజకవర్గంలోని ఏనిమిది మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి లోకల్ బాడీ ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్న సాగర్ గ్రామంలో లోకల్ బాడీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బిజెపి ఇంతవరకు ఎలాంటి సమీక్ష సమావేశాలు నిర్వహించలేదు. రాష్ట్ర ప్రభుత్వం సైతం లోకల్ బాడీ ఎలక్షన్లను సవాల్ గా స్వీకరించాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచనలకు తెలిపారు. రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో తమ పార్టీ సత్తా చాటుతుందని పాటు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ఆ బాధ్యతను ఎమ్మెల్యేలు సీరియస్ గా తీసుకోవాలని ప్రభుత్వ పెద్దల నుండి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. వర్షపోరు నమని పోతుందా....? బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు సమసిపోతాయా..... అన్న ప్రశ్నకు ఇప్పటివరకు ఎలాంటి సమాధానం లేదు. ఇన్నాళ్ళ స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ కు సంబంధించిన వివరాలు వెల్లడి కాకపోవడంతో అధికార ప్రతిపక్ష నాయకులు కింది స్థాయి కార్యకర్తలను దూరంగా ఉంచారు. దీంతో వివిధ పార్టీలలో నెలకొన్న అంతర్గత విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ నెలలో నోటిఫికేషన్ వెలువడుతుందని, వచ్చే నెలలో ఎన్నికలు నిర్వహిస్తామని ఇటీవల మంత్రులు ప్రకటించడంతో నాయకులు తర్జనభర్జన పడుతున్నారు. ఇన్నాళ్ళ పార్టీకి దూరంగా ఉంచిన కార్యకర్తలను కలుపుకుపోదామా..... వద్దా..... అనే సంశయంలో వద్దారు. ఏది ఏమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలంటే క్రింది స్థాయి కార్యకర్తలను కలుపుకొని ప్రచారాలు ఇప్పటినుంచి నిర్వహించినట్లయితే విజయం లభిస్తుంది.

## గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి పై, మండల విద్యాధికారులను చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- స్కూల్ యూనిఫామ్ మీద కూడా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యజమాన్యం
- నడిగడ్డలో సీడ్ పత్తి మాఫియా ఎలా తయ్యారు అయ్యిందో ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం మాఫియా తయారైంది
- బీఆర్ఎస్వి, యుఎస్ఎఫ్ఐ పిడిఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో



**గద్వాల జూన్ 17: (సాక్ష్యం న్యూస్)** మంగళవారం హైదరాబాదులో విద్యాశాఖ విజయలక్ష్మి అర్, జేడీ కి గద్వాల డిఇఓ పై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లు పుస్తకాల అమ్ముకోవడం జరుగుతోంది.ప్రభుత్వ నిబంధనలను తుంగలోతొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో.బుక్ స్టాల్ పేరుతో బేరసారాలు నడుపుతున్నారు.పలు పాఠశాలలు వారికి అనుకూలమైన బుక్ స్టాల్ లో మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం పేద మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని నిబంధనలు పాటించకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారు.ప్రైవేట పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని కోరడంతో తక్షణమే విచారణ ప్రారంభించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా యూకేజీ 36 వేల నుండి 50 వేల వరకు అధిక ఫీజులు వసూలు యజమానులపై చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి,అనేకసార్లు గద్వాల జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారు.నిబంధనలు పక్కన పెట్టి బుక్స్ యూనిఫామ్,పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.అధిక ఫీజులు వసూలు చేస్తూ,కనీస సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని,వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నా లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం అని విద్యార్థి సంఘాల నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గద్వాల అధ్యక్షుడు మాజీ యుఎస్ ఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి,పిడిఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అకేపోగు రాజు,కుమార్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

### - ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 17 (సాక్ష్యం న్యూస్)** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలంలోని వర్కూర్ గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు ఏ.రవికుమార్ ప్రారంభించారు. వర్కూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో మాగనూరు మండలం వర్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది,రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా120 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 52 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, వర్కూర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన నేరుడుగాం, నేర్లం దొడ్డి ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో గౌరవ శ్రీ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే కృష్ణ %c మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు%c మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహా, వీరితోపాటు మాగనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు%c వర్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమప్ప, తిప్పయ్య, కృష్ణ , అనిల్ , మొగులప్ప , నరసింహా ,సామాన్య ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తూనికల కొలతల పేరుతో అధిక వసూళ్లు

### - బెంబేలెత్తుతున్న కూరగాయల వ్యాపారులు
### - ఎంతైనా వసూలు చేస్తాం అంటున్న లైసెన్స్ హోల్డర్స్ శ్రీనివాస్ రెడ్డి, వాజిద్




**మహబూబ్ నగర్ జూన్ 17 (సాక్ష్యం న్యూస్)** దొంగలు దొంగలు ఊళ్ళ పంచుకున్నట్టుగా తూనికల కొలతల శాఖలో పనిచేస్తున్న కొందరు అవినీతి అధికారులు షాపులను పంచేసుకుంటున్నారు. ప్రైవేటు సిబ్బందితో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో లీగల్ మెట్రాలజీ అధికారులు అందిన కాడికి వసూలు చేస్తూ దోపిడీలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీల పేరుతో చిరు వ్యాపారులపై పడి దోచుకు తింటున్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రోడ్లపై వ్యాపారం చేసే చిరు వ్యాపారుల వద్ద నుంచి తైబజార్ వసూలు చేయడం రద్దు చేశారు. దీంతో నిత్యం ఎండనక వాననక రోడ్డు పక్కన కూర్చుని దుమ్ము ధూళి లో వ్యాపారం చేసే చిరు వ్యాపారుల కు ఊరట లభించింది. ఆ ఊరట ఎన్నో రోజులు నిలువలేదు.

**- అధిక వసూళ్లతో బెంబేలెత్తుతున్న చిరు వ్యాపారులు**

యెన్నం శ్రీనివాసరెడ్డి తై బజార్ వసూళ్ళ రద్దు చేయటంతో చిరు వ్యాపారులు ఎమ్మెల్యే ను దైవంగా భావిస్తుంటే లీగల్ మెట్రాలజీ అధికారులు దయ్యాల్లా దాపురించి తమ వద్ద అధికంగా వసూళ్లకు పాల్పడుతున్నారు అని కూరగాయలు అమ్మే వ్యాపారులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ పొందిన లీగల్ మెట్రాలజీ వ్యాపారస్తులు శ్రీనివాస్ రెడ్డి, వాజిద్, బాసిద్, నవీద్, శ్రీను లు సిండికేట్ గా మారి తాము చెప్పిందే వేదంగా అధికారులను తమ కనుసనల్లో పెట్టుకుని ఆడిందే ఆటగా ఇష్టారాజ్యంగా అధిక వసూళ్లు చేస్తూ కింది స్థాయి నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు నెల నెల మామూళ్ళు ముట్ట చెబుతూ వ్యాపారం గడుపుకుంటున్నారు. మంగళ వారం స్థానిక కూరగాయల మార్కెట్లో తనిఖీల పేరుతో వసూళ్లకు తెర లేపారు. తూనికలు కొలతలు శాఖ అధికారుల పేరుతో మంగళవారం జిల్లా కేంద్రం లోని కూరగాయల మార్కెట్లో తక్కెడబాట్లు తనిఖీలు నిర్వహించారు. ఇందుకుగాను అధికారి సమక్షంలో ఏజెంట్లు అంతా తామే అంటూ కూరగాయలు అమ్మే రైతుల వద్ద నుంచి బలవంతంగా తక్కెడ బాట్లు గుంజుకు వచ్చి బాట్లకు సీలు వేసి ఒక్కొక్క వ్యాపారి వద్ద నుంచి 300 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఒక్కో వ్యాపారి దగ్గర రెండు మూడు బాట్లు ఉండగా ఒక్కోబాటుకు 300 చొప్పున అధికంగా వసూలు చేస్తు న్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీ మీద కేసులు అవుతాయని వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తుండడం విశేషం. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు డిపార్ట్మెంట్ హెడ్ రవీందర్ ను సంప్రదించగా తాను వేరే ప్రదేశంలో ఉన్నట్లు తన ఆధ్వర్యంలో నే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు బుకాయించడం జరిగింది. ఇదేమిటని ప్రశ్నిస్తే నేను డబ్బులు వసూలు చేయడం లేదు వాళ్ళ ఏజెంట్లు తక్కెడ లో ఉండే లోటుపాట్లను సవరించినందుకు గాను వారు సర్వీస్ చార్జీల పేరుపైన వసూలు చేస్తున్నారని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి అనే లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ లైసెన్స్ హోల్డర్ తనిఖీ సర్వీస్ చేసినందుకు 100 రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు అయినా మేము ఛార్జ్ చేస్తామని ఎంత వరకు వసూలు చేసిన అది మా ఇష్టం ఇందులో ప్రతి ఒక్క అధికారికి వాటాలు ఇవ్వటం జరుగుతుంది అని చెప్పటం చూస్తుంటే అధికారులకు ఎంత స్థాయిలో నెల నెలా మామూలు ముడుతున్నాయి అనే విషయం తేటతెల్లమవుతుంది. లీగల్ మెట్రాలజీ శాఖపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి తనిఖీల పేరుతో చేస్తున్న అధిక వసూళ్ల ను అరికట్టాలని కూరగాయల రైతులు ప్రాధేయపడుతున్నారు.



# బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినివ్వండి

## ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్

ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత జట్టు.. ఆ టీమ్ తో తొలి టెస్టు ఆడేందుకు ఇంకా నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికీ కూడా ప్లేయింగ్ లెవన్ పై ఎలాంటి అప్డేట్ లేదు. సాధారణంగా టాస్ వేసిన తర్వాత మాత్రమే ప్లేయింగ్ లెవన్ పై స్పష్టత వస్తుంది. ఈసారి కూడా అదే తరహాను టీమిండియా ఫాలో కావచ్చు. అయితే పర్యటన ప్రారంభానికి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో చెప్పినట్లుగా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ సిరీస్ లో కేవలం 3 మ్యాచ్ లు మాత్రమే ఆడే అవకాశముంది. అయితే తన ఏయే టెస్టుల్లో బరిలోకి దిగాలనే దానిపై టీమ్ మేనేజ్మెంట్ మల్లగుల్లాలు పడుతోంది. తాజాగా దినిపై ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ వ్యాఖ్యానించాడు. ఫలానా టెస్టుల్లో ఆడించాలని టీమిండియాకు సూచించాడు.. బుమ్రాకు తొలి టెస్టులో విశ్రాంతినిచ్చి, తర్వాత జరిగే రెండు టెస్టుల్లో ఆడిస్తే బాగుంటుందని హాగ్ తెలిపాడు. ఇందుకు సంబంధించిన వ్యూహాన్ని కూడా వివరించాడు. తొలి టెస్టులో బుమ్రా లేకపోవడం వల్ల అతనికి తగినంత విశ్రాంతి లభిస్తుందని, తొలి టెస్టు ఫలితంతో రెండో టెస్టులో బరిలోకి ఎలా ఆడాలనేదనిపై ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నాడు. ఇక బుమ్రా వరుసగా రెండు టెస్టుల్లో బరిలోకి దిగితే ఇంగ్లాండ్ జట్టు ఒత్తిడిలో పడిపోతుందని, దాంతో టీమిండిమా పని కాస్త సులభం అవుతుందని వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత మిగిలిన రెండు టెస్టుల్లో ఏ టెస్టుల్లో ఆడించాలనేది టీమిండియా మేనేజ్మెంట్ నిర్ణయం అప్పటి పరిస్థితులను బట్టి తీసుకోవాలని సూచించాడు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా కెరీర్ కు బ్రేక్ పడింది. చాలా కాలం పునరావసం తర్వాత తను అంతర్జాతీయ క్రికెట్లోకి బరిలోకి దిగాడు. గతేడాది ప్రారంభమైన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో ఆడి సత్తా చాటాడు. 32 వికెట్లతో ఆసీస్ ను వణికించాడు. అయితే ఐదో టెస్టులో గాయపడి దాదాపు నాలుగు నెలలపాటు క్రికెట్ కు దూరమయ్యాడు. అందుచేత అతనిపై వర్క్ లోడ్ పడకుండా, తెలివిగా కొన్ని మ్యాచ్ లలో ఆడించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ టూర్ లో మూడు మ్యాచ్ ల్లో మాత్రమే బుమ్రా ఆడనున్నాడు. ఇక ఈ టూర్ ద్వారా భారత 37వ టెస్టు కెప్టెన్ గా శుభమాన్ గిల్ నిలవనున్నాడు. రోహిత్ శర్మ నుంచి తను వారసత్వాన్ని స్వికరించనున్నాడు. రోహిత్ తో పాటు విరాట్ కోహ్లి కూడా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీరిద్దరి స్థానాలను భర్తీ చేయాలని పలువురు క్రికెటర్లు తహతహ లాడుతున్నారు. ముఖ్యంగా కరుణ్ నాయర్ లాంటి వెటరన్ క్రికెటర్ చాలా కాలం తర్వాత వచ్చిన అవకాశాన్ని రెండు చేతులా యూజ్ చేసుకుని, జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాలని భావిస్తున్నాడు. అలాగే మరికొంత మంది తమ లక్కును పరీక్షించుకోనున్నారు.

# అక్రమ బెట్టింగ్ యాప్ లపై ఈడీ విచారణ

## యాప్ లను ప్రోత్సహించారని క్రికెటర్ల పై దర్యాప్తు

భారతీయ మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా కష్టాల్లో పడినట్లు కనిపిస్తున్నారు. వారి పేర్లు చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంలో వినిపిస్తున్నాయి. ఈ విషయంలో యువరాజ్, హర్భజన్, రైనా కాకుండా, బాలీవుడ్ నటులు సోనూ సూద్, ఊర్వశి రౌతేలా పేర్లు కూడా వచ్చాయి. ఈడీ ఈ విషయంలో అందరినీ ప్రశ్నిస్తోంది. ఈ విచారణ 1%ఇదీవ్% వంటి నిషేధిత ప్లాట్‌ఫామ్‌ల ప్రచారానికి సంబంధించినది. ఈ ప్లాట్‌ఫామ్‌లు ప్రకటనలు, తప్పుడు మార్గాల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ భావిస్తోంది. 1%ఇఎవ్% వంటి ప్లాట్‌ఫామ్‌లు సెలబ్రిటీలతో కలిసి పెద్ద సంఖ్యలో ప్రజలను మోసం చేస్తున్నాయని ఈడీ చెబుతోంది.



నివేదికల ప్రకారం, ఈ ప్లాట్‌ఫామ్‌లు 1%ఇఎవ్% వంటి పేర్లను ఉపయోగించి ప్రచారం చేస్తున్నాయని ఈడీ విచారణలో తేలింది. ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లు వెబ్ లింక్‌లు, %ు=% కోడ్‌ల ద్వారా వినియోగదారులను అసలైన చట్టవిరుద్ధమైన బెట్టింగ్ సైట్‌లకు పంపే పని చేస్తాయి. ఈడీ ప్రకారం, ఇది భారతీయ చట్టాలను నేరుగా ఉల్లంఘించడమే. ఈ ప్లాట్‌ఫామ్‌లు తమను నైపుణ్యం ఆధారిత గేమ్‌లుగా చెప్పుకుంటాయని ఈడీ తెలిపింది. కానీ, ఇవి రిగ్డ్ అల్గారిథమ్‌ను ఉపయోగిస్తాయి. దీని కారణంగా ఇవి జూదం పరిధిలోకి వస్తాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరగడం ఇదే మొదటిసారి కాదు. 2023-24లో ప్రసిద్ధ మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ కుంభకోణం, ఇందులో చాలా మంది రాజకీయ నాయకుల పేర్లు వచ్చాయి. మాజీ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేరు కూడా ఇందులో ఉంది, ఈ కుంభకోణంలో లబ్ధి పొందారని ఆరోపించారు. బఘేల్ ఆరోపణలను రాజకీయ ప్రేరేపితంగా పేర్కొన్నారు. మహాదేవ్ ప్రమోటర్లు. ప్రస్తుతం దుబాయ్ నుంచి బహిష్కరణను ఎదుర్కొంటున్నారు, వారు ఆపరేషన్‌ను కొనసాగించడానికి అనేక ఫెయిర్‌ప్లే యాప్‌లను తయారు చేశారు. ఈడీ ప్రకారం మహాదేవ్ కేసులో చట్టవిరుద్ధమైన లాభం 6,000 కోట్లకుపైగా ఉంటుందని అంచనా.

# గిల్ చరిత్ర సృష్టించే అవకాశం!?

## 18ఏళ్ల తర్వాత ఇంగ్లండ్‌లో సిరీస్ గెలిచే చాన్స్

విరాట్ కోహ్లీ, ధోనీ టెస్టులలో భారతదేశం అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా పరిగణిస్తారు. కానీ వారు తమ సుదీర్ఘ కెరీర్‌లో ఒక్కసారి కూడా ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలవలేదు. టీమ్ ఇండియా చివరిసారిగా 18 సంవత్సరాల క్రితం ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. ఇప్పుడు 18 సంవత్సరాల తర్వాత, టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. గిల్ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఇది జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ తొలిసారిగా కెప్టెన్‌గా ఆడనున్నాడు. అతనికి ఇది అంత సులభం కాదు. కానీ గిల్ జట్టులో కెఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా వంటి అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు, మ్యాచ్ స్వరూపాన్ని మార్చే సత్తా కలిగి ఉన్న ఆటగాళ్లు వీళ్లంతా. అటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా ఇంగ్లాండ్‌కు గట్టి పోటీనిస్తుంది. ఈ జట్టు ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌ను కూడా గెలుచుకోవచ్చు. ఒకవేళ ఈ జట్టు అలా చేయగలిగితే, 18 సంవత్సరాల తర్వాత భారత జట్టు ఇంగ్లండ్‌లో సిరీస్‌ను గెలుచుకుంటుంది. భారత జట్టు చివరిసారిగా 2007లో ఇంగ్లండ్‌లో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది. అప్పుడు రాహుల్ ద్రవిడ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారతదేశం, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జూన్ 20 నుంచి హెడింగ్లీలో జరగనుంది. అదే సమయంలో, రెండో టెస్ట్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లో ప్రారంభమవుతుంది. మూడో మ్యాచ్ జులై 10 నుంచి లార్డ్స్‌లో జరగనుంది. సిరీస్‌లో నాల్గో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. అదే సమయంలో, సిరీస్‌లో చివరి మ్యాచ్ జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్‌లో జరుగుతుంది. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్. ఇప్పుడు భారత క్రికెట్ కీలక దశలో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి ముగ్గురు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. రవీంద్ర జడేజా కూడా %ు%20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారత టెస్ట్ నిర్ణయించింది. క్రిక్‌బ్లాగర్ ప్రకారం, అజిత్ అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా కొనసాగవచ్చని %దీజజ×% వర్గాలు తెలిపాయి. అతని పదవీకాలం పొడిగించవచ్చని సమాచారం. గెలుచుకుంది. ఈ సమయంలో భారత జట్టు 2023 %ాణ×% ప్రపంచ కప్ ఫైనల్ ఆడింది. సోర్స్ ప్రకారం అనేక అంశాలపై భారత జట్టు నిర్వహణపై



జట్టు కొత్త శకం ఆరంభం కానుంది. ఈ మార్పు దశలో జట్టు నిర్వహణ, సెలక్షన్ కమిటీ చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించాలని కానీ దానిని నిర్ధారించడానికి బోర్డు పూర్తి ప్రక్రియను అనుసరిస్తుంది. అజిత్ అగార్కర్ జూలై 2023లో చీఫ్ సెలెక్టర్‌గా సెలెక్ట్ అయ్యాడు. ఆయన ఆధ్వర్యంలో భారత జట్టు 2024 %ు%20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల టెస్ట్ రిటైర్మెంట్‌లో ఆయన పాత్ర ఉందని కూడా చెబుతారు. ఇప్పుడు ఇంగ్లండ్ టెస్టు సిరీస్ కూడా వీళ్లందరికి కీలక మలుపుగా చెబుతారు. అందుకే కచ్చితంగా గెలవాలని కసితో బరిలోకి దిగుతున్నారు.

# అశ్విన్ పై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు

రవిచంద్రన్ అశ్విన్ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2025లో మధురై పాంథర్స్ జట్టు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని ఆరోపించింది. జూన్ 14న జరిగిన మ్యాచ్‌లో అశ్విన్ జట్టు దిండిగల్ డ్రాగన్స్ ఇలా చేశారని ఆరోపించింది. ఈ విషయంలో అధికారిక ఫిర్యాదు అందింది. ఆ తర్వాత, లీగ్ నిర్వాహకులు మధురై నుంచి ఆధారాలు కోరింది. జూన్ 14న జరిగిన మ్యాచ్‌లో దిండిగల్ తొమ్మిది వికెట్ల తేడాతో మధురైని ఓడించింది. ఈ మ్యాచ్‌కు ముందు వర్షం పడింది. ముందుగా ఆడుతున్నప్పుడు మధురై ఎనిమిది వికెట్లకు 150 పరుగులు చేసింది. దిండిగల్ కేవలం 12.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. అశ్విన్ ఓపెనర్‌గా 49 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. దిండిగల్ ఆటగాళ్లు రసాయనాలతో తువ్వాలు ఉపయోగించి బంతిని దెబ్బతీశారని మధురై దాఖలు చేసిన ఫిర్యాదులో పేర్కొంది. దీనివల్ల బంతి బరువుగా మారింది. అది బ్యాట్‌ను తాకినప్పుడు లోహాన్ని తాకినట్లుగా శబ్దం వచ్చింది. దీని గురించి ప్రసన్న కన్నన్ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, ప్రత్యర్థి ఆటగాళ్లు ఫిర్యాదు దాఖలు చేశారు. దానిని మేం అంగీకరించాం. మ్యాచ్ జరిగిన 24 గంటల్లోపు వారు ఫిర్యాదు చేశారు. మేం దానిని అంగీకరించాం. ఆరోపణలకు సంబంధించి ఆధారాలు అందించమని వారిని కోరాం. ఈ ఆరోపణలలో నిజం ఉంటే, మేం స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తాం. తగినంత ఆధారాలు లేకుండా ఒక ఆటగాడు, ఫ్రాంచైజీపై ఆరోపణలు చేయడం తప్పు. వారు ఎటువంటి ఆధారాలు అందించకపోతే, మధురై శిక్షను ఎదుర్కోవలసి ఉంటుందని తెలిపారు. మ్యాచ్‌ల సమయంలో రాత్రిపూట మంచు సమస్యను అధిగమించడానికి, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ అందించిన తువ్వాలను ఉపయోగించి బంతిని ఆరబెట్టాలి. ఇది అంపైర్ ముందు చేయాలి. తువ్వాలతో మాత్రమే వారు బంతిని తుడవాలని కన్నన్ అన్నారు. సిక్స్ కొట్టినప్పుడల్లా లేదా వికెట్ పడినప్పుడు లేదా ఓవర్ల మధ్య విరామం ఉన్నప్పుడు, అంపైర్లు నిరంతరం బంతిని తనిఖీ చేస్తుంటారు. మ్యాచ్ సమయంలో బంతితో వారికి ఎటువంటి సమస్య కనిపించలేదు.

మధురై ఫ్రాంచైజీ తరపున, మహేష్ ఫిర్యాదు పంపారు. దిండిగల్ డ్రాగన్స్‌తో జరిగిన మా ఇటీవలి మ్యాచ్‌లో బాల్ ట్యాంపరింగ్ జరిగినట్లు తీవ్రమైన సంఘటన జరిగిందని అందులో ఉంది. పదే పదే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, దిండిగల్ జట్టు రసాయనాలతో పూసిన తువ్వాలతో బంతిని బహిరంగంగా పాడుచేసిందంటూ ఆరోపణలు గుప్పించింది.



# ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమైన యువ ఆటగాళ్ళు

భారత క్రికెట్ జట్టు దాదాపు ప్రతి ఫార్మాట్ ఈ నెల నుండి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులో ఇండియా సీనియర్, ఇండియా అండర్-19, ఇండియా-%ూా%, మహిళల జట్టు, ఇండియా దివ్యాంగ్ జట్టు ఉన్నాయి. అయితే ఇండియా-%ూా% ప్రయాణం ఇప్పుడు ముగిసింది. జూన్ 20 నుండి ఇండియా సీనియర్ జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత జూన్ 24 నుండి జూలై 23 వరకు జరిగే అండర్-19 జట్టు మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఈ పర్యటనకు స్పెషల్ అట్రాక్షన్ గా వైభవ్ సూర్యవంశీ, కెప్టెన్ ఆయుష్ మాత్రే. కాగా ఈ పర్యటన కోసం జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం గాయపడిన ఇద్దరు ఆటగాళ్ల స్థానంలో కొత్త ఆటగాళ్లను జట్టులో చేర్చారు. ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున అద్భుతంగా రాణించిన ఆయుష్ మాత్రే భారత జట్టుకు నాయకత్వం వహిస్తాడు. గత ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరపున 35 బంతుల్లో సెంచరీతో సహా 252 పరుగులు చేసిన 14 ఏళ్ల పేలుడు బ్యాట్స్‌మన్ వైభవ్ సూర్యవంశీ కూడా ఈ జట్టులో ఉన్నాడు. గత సంవత్సరం %ఖూాజు%లో జరిగిన అండర్-19 ఆసియా కప్‌లో సూర్యవంశీ, మాత్రే భారత రన్నరప్ జట్టులో కూడా ఉన్నారు. అదే సమయంలో, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ అభిజ్ఞాన్ కుండును జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించారు.



ఈ ఇండియా-ఇంగ్లాండ్ అండర్-19 మ్యాచ్ లాఫ్‌బరో విశ్వవిద్యాలయంలో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ అవుతుంది. ఆ తర్వాత హెూవ్, నార్తాంప్టన్ , వోర్సెస్టర్‌లలో ఐదు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్ ఉంటుంది. దీని తర్వాత, ఇంగ్లాండ్ అండర్-19తో రెండు మల్టీ-డే మ్యాచ్‌లు వరుసగా బెకెన్‌హామ్, చెల్మ్స్‌ఫోర్డ్‌లో జరుగుతాయి.

భారత అండర్-19 జట్టు: ఆయుష్ మ్హాత్రే (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా, మౌల్యరాజ్ సింగ్ చావ్డా, రాహుల్ కుమార్, అభిజ్ఞాన్ కుందు, హర్వాన్ష్ సింగ్, ఆర్ఎస్ అంబ్రిస్, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్, యుధాజిత్ గుహ, ప్రణవ్ రాఘవేంద్ర, మహ్మద్ ఇనాన్, అన్మోల్జిత్, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డిపెప్పు, డి.

వన్డే సిరీస్ కోసం ఇంగ్లాండ్ అండర్-19 జట్టు

థామస్ రీవ్ (కెప్టెన్), రాల్ఫీ ఆల్బర్ట్, బెన్ డాకిన్స్, జాడెన్ డెన్లీ, రాకీ ఫ్లింటాఫ్, అలెక్స్ ఫ్రెంచ్, అలెక్స్ గ్రీన్, జాక్ హెూమ్, జేమ్స్ ఇస్బెల్, బెన్ మేయెస్, జేమ్స్ మింటో, ఐజాక్ మొహమ్మద్, జోసెఫ్ మూర్స్, సెబ్ మోర్గాన్, అలెక్స్ వేడ్.

# గంభీర్ ఆటగాళ్లను మేనేజ్‌చేయలేకపోతున్నాడు

## వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదు
## మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శుక్రవారం నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తోనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ప్రారంభం కానుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు కోచ్‌గా గంభీర్‌కు ఈ సిరీస్ పరీక్షగా నిలవనుంది. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినా.. టెస్ట్ క్రికెట్‌లో ఘోర పరాజయాలను చవిచూసింది. గంభీర్ పర్యవేక్షణలో బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచిన టీమిండియా.. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్‌స్వీప్ అయ్యింది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-3తో కోల్పోయింది. ఈ వరుస పరాజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను చేజార్చుకుంది. ఈ క్రమంలోనే గంభీర్ కోచింగ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా గంభీర్ కోచింగ్ గురించి మాట్లాడిన టీమిండియా మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వ్యూహాలు రచించడంలో కోచ్‌గా గంభీర్‌కు తిరుగులేదని, కానీ ఆటగాళ్లను సరిగ్గా మేనేజ్‌చేయలేకపోతున్నాడని, ఇదే అతని కోచింగ్‌లో లోపంగా మారిందన్నాడు. ఈ ఒక్క విషయాన్ని గంభీర్ సరిచేసుకోవాల్సిందన్నాడు. ‘వ్యూహాత్మకంగా గౌతమ్ గంభీర్ చాలా మంచి కోచ్. ఆటగాళ్లను మేనేజ్ చేసే విషయంపై అతను మరింత ఫోకస్ పెట్టాలి. కానీ అతని గురించి చెప్పాల్సిన విషయం ఏంటంటే.. తన ఆటగాళ్ల కోసం ఎదురు చూస్తాడు.

అయితే కెప్టెన్‌గా దూకుడుగా ఉన్నట్లు కోచ్‌గా ఉంటానంటే కుదురదనేది నా వ్యక్తిగత అభిప్రాయం. కోచ్‌గా విభిన్నమైన వ్యక్తులను నడిపించాల్సి ఉంటుంది. వారు మెరుగైన ప్రదర్శన చేస్తారని నమ్మి మైదానంలోకి పంపించాల్సి ఉంటుంది. కోచ్‌గా ఇది అతిపెద్ద సవాల్’అని కార్తీక్ అభిప్రాయపడ్డాడు. ఇప్పటికే జట్టుపై పూర్తి ఆధిపత్యం చెలాయిస్తున్న గంభీర్.. సీనియర్ ఆటగాళ్లందర్నీ ఒక్కొక్కరిగా జట్టుకు దూరం చేస్తున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో అతను విజయాలు సాధించకపోతే ఈ విమర్శలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.





## 24 గంటల్లో 59 మిలియన్ ప్లస్ వ్యూస్ తో రికార్డులు క్రియేట్ చేస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" టీజర్

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న "రాజా సాబ్" సినిమా టీజర్ డిజిటల్ వ్యూస్ లో రికార్డ్ లు క్రియేట్ చేస్తోంది. నిన్న రిలీజ్ చేసిన ఈ టీజర్ 24 గంటల్లోనే 59 మిలియన్ ఫ్లస్ వ్యూస్ తో నెం.1 ప్లేస్ లో యూట్యూబ్ లో ట్రెండ్ అవుతోంది. టీజర్ కు వస్తున్న భారీ వ్యూస్ "రాజా సాబ్" సినిమా మీద ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ కు నిదర్శనంగా నిలుస్తున్నాయి. వింటేజ్ లుక్ లో ప్రభాస్ కనిపించిన తీరు, గ్రాండ్ మేకింగ్, హై క్వాలిటీ విజువల్ ఎఫెక్టులు "రాజా సాబ్" టీజర్ ను రిపీటెడ్ గా చూసేలా చేస్తున్నాయి.

డార్లింగ్ ప్రభాస్ ను ఎలా చూడాలని ప్రేక్షకులు వెయిట్ చేస్తున్నారో అలా చూపించారు టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి. డిసెంబర్ 5న "రాజా సాబ్" సాధించబోయే బాక్సాఫీస్ రికార్డులకు టీజర్ సక్సెస్ చిన్న శాంపిల్ గా నిలుస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ "రాజా సాబ్" చిత్రాన్ని ప్రెస్టీజియస్ గా నిర్మిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో నాయికలుగా నటిస్తున్నారు.

## 8 వసంతాలు' ఫిల్మ్ లోని బలమైన స్త్రీ పాత్ర, కథలోని ఎమోషన్స్ చాలా డీప్ గా కనెక్ట్ అవుతాయి: డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీర ియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.
ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'మను' సినిమా తర్వాత ఆరేళ్ల గ్యాప్ వచ్చింది కదా... ఇంత టైం పట్టడానికి కారణం?**

–కొన్ని కథలపై వర్క్ చేశాను. అయితే '8 వసంతాలు' మెయిన్ ప్రాయారిటీ. స్త్రీ కోణంలోకి వెళ్లి ఆ సున్నితత్వాన్ని పట్టుకోవడానికి, కథ రాయడం కంటే స్త్రీ దృక్కోణాన్ని డెవలప్ చేసుకోవడానికి ఎక్కువ టైం పట్టింది.

–ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్ తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది.

**ఇంత బరువైన పాత్ర కోసం అనంతిక సునీల్‌కుమార్‌ను ఎంపిక చేయడానికి కారణం?**

–నేను రాసుకున్న పాత్రకు అనంతిక పర్ఫెక్ట్ యాప్ట్. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తను ఈ పాత్రను ఎలా చేస్తుందో అనే డౌట్ ఎప్పుడూ లేదు. తను చక్కగా తెలుగు మాట్లాడుతుంది. శుద్ధి అయోధ్య పాత్రకు పూర్తి న్యాయం చేసింది.

**టీజర్, ట్రైలర్‌లో వాడిన భాష, కవిత్వం ఇప్పటి జెన్‌జీ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందా?**

–మేము గ్రాంధికం వాడలేదు. 'ప్రేమంటే మనం చేరాల్సిన గమ్యం కాదు, చేయాల్సిన ప్రయాణం' అని ఓ డైలాగ్ ఉంది. ఇందులో గమ్యం, ప్రయాణం పేర్లతో సినిమాలు వచ్చాయి. మేము కొత్తగా తీసుకొచ్చినవి ఏమీ లేవు. సినిమాలో రెండు పాత్రలు కూడా రచయితలే. ఆ పాత్రలు సహజసిద్ధంగా అలానే మాట్లాడుతాయి.

–భాషను బ్రతికించే శక్తి సినిమాకే ఉంది. సినిమాకి ఒక పవర్ ఉంది. ఎవరో ఒకరు ఆ భాష చూసి ఇష్టాన్ని పెంచుకోవచ్చు. నేను ఒక ప్రయత్నం చేశాను. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎంతోమంది అభినందిస్తూ మెసేజులు చేస్తున్నారు.

**'8 వసంతాలు' ట్రైలర్ చూసిన తర్వాత రెండు ప్రేమకథలు కనిపించాయి... ఇవి కాకుండా ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ చెప్పబోతున్నారు?**

–ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన డిగ్నిటీ కోల్పోకుండా ఉండే అమ్మాయి ప్రయాణం ఇది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన నిలదొక్కుకుంటుంది. ప్రేమ రెండు దశల్లో జరుగుతుంది. 19 ఏళ్లలో జరిగే ప్రేమ, 27 ఏళ్ల వయసులో జరిగే ప్రేమలో తను మానసికంగా ఉన్న తేడాను చాలా సున్నితంగా ఎక్స్‌ప్లోర్ చేయాలని అనుకున్నాను. దానికి తోడు గురుశిష్య పరంపరను కూడా చూపించాలని అనుకున్నాను. అలాగే తన చుట్టుపక్కల పాత్రల నుంచీ తన క్యారెక్టర్ ఎక్స్‌ప్లోర్ చేయాలని భావించాను. ఆ పాత్ర ఎన్ని కష్టాలు వచ్చినా మృదుత్వాన్ని కోల్పోదు.



**ఇలాంటి పాత్రలు రాసినప్పుడు మీకు స్ఫూర్తి?**

–బలమైన స్త్రీ పాత్రలే స్ఫూర్తిగా ఉంటాయి. అవి ఎక్కడినుంచైనా రావచ్చు.

**లొకేషన్స్ బావున్నాయి.. ఎలాంటి ప్రదేశాల్లో షూట్ చేశారు?**

–కశ్మీర్, కన్యాకుమారి, ఊటీ, ఆగ్రా.. ఇలా చాలా అద్భుతమైన లోకేషన్స్‌లో షూట్ చేశాం. కథే తీసుకెళ్లింది.
–'మను'కి పని చేసిన విశ్వనాథ్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.

**ఈ సినిమా తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్ చేయాలని అనుకుంటున్నారు?**

–కంప్లీట్ ఇండిపెండెంట్ ఫిల్మ్ 'మను' చేశాను. ఇప్పుడు ఇండియాలోనే వన్ ఆఫ్ ద బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్‌లో ఫిల్మ్ చేశాను. నాకు ఈ రెండు అనుభవాలూ ఉన్నాయి. ఈ రెండింటి సినిమా రిజల్ట్ తర్వాత సమీక్షించుకుని, తర్వాత డిసైడ్ చేసుకుంటాను.

## హీరో నితిన్, డైరెక్టర్ శ్రీరామ్ వేణు, నిర్మాత దిల్ రాజు, శిరీష్ కాంబినేషన్ క్రేజీ మూవీ "తమ్ముడు" నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'భూ అంటూ భూతం..' రిలీజ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'భూ అంటూ భూతం..' రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేనమామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. 'భూ అంటూ భూతం..' పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. 'భూ అంటూ భూతం..' పాట ఎలా ఉందో చూస్తే – 'భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువ్వు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుందీ పాట.



## నా పాటలే విశాల్ మిశ్రాని సంగీత ప్రపంచంలో కెరీర్ కొనసాగించేలా ప్రేరేపించాయని తెలియడం ఆనందంగా ఉంది

– 'సయారా' కొత్త పాట 'తుమ్ హో తో' ప్రమోషన్‌లో మోహిత్ సూరి

యష్ రాజ్ ఫిల్మ్స్, మోహిత్ సూరి కాంబోలో రూపొందుతున్న 'సయారా' బెస్ట్ మ్యూజికల్ ఆల్బమ్‌గా మారుతోంది. చార్ట్‌బస్టర్ సయారా టైటిల్ ట్రాక్ తర్వాత జుబిన్ నౌటియాల్ పాడిన 'బర్బాద్' కూడా బ్లాక్ బస్టర్ అయింది. ఇక ఇప్పుడు మూడవ పాటను రిలీజ్ చేశారు. ఇండియన్ సెన్సేషనల్ సింగర్ విశాల్ మిశ్రా ఈ థర్డ్ సింగిల్ 'తుమ్ హో తో'ని ఆలపించారు. ఈ పెప్పీ లవ్ ట్రాక్‌ను మేకర్స్ మంగళవారం (జూన్ 17) నాడు విడుదల చేశారు!
ఈ మూడో పాట రిలీజ్ సందర్భంగా మోహిత్ సూరి మాట్లాడుతూ.. '12 సంవత్సరాల క్రితం విశాల్ నన్ను కలవడానికి వచ్చినప్పటి నుండి నేను, తను కలిసి ఓ ప్రత్యేకమైన సినిమా కోసం పనిచేయాలని అనుకున్నాము. మేము సరైన క్షణం కోసం వేచి చూస్తున్నాం. చివరకు అది సయారాతో నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. నా పాటలే అతన్ని సంగీత ప్రపంచంలోకి తీసుకు వచ్చాయని, అవే స్ఫూర్తి నింపాయని విశాల్ చెప్పడం నాకు ఎంతో ఆనందంగా అనిపించింది.



మన పని ఎవరిపైన అయినా ఇలాంటి ప్రభావాన్ని చూపుతుందని తెలుసుకున్నప్పుడు అదొక గొప్ప అనుభూతిని ఇస్తుంది. సంగీతానికి ప్రజల హృదయాలను తాకే సామర్థ్యం ఉందని, అది చాలా స్వచ్ఛమైన మాధ్యమమని నేను ఎప్పుడూ భావించాను. కాబట్టి నా 20 సంవత్సరాల దర్శకత్వం, సంగీత సృష్టిలో నా పాటల ద్వారా ప్రజలకు ఎన్నో జ్ఞాపకాలను సృష్టించినందుకు నాకు నేనే కృతజ్ఞుడిగా భావిస్తుంటాను. నా కెరీర్‌లో నేను కలిసిన అత్యంత ప్రతిభావంతులైన కళాకారులలో విశాల్ మిశ్రా ఒకరు. సయారా మ్యూజిక్ ఆల్బమ్‌లో ఆయన పాట పాడటం నా అదృష్టం. 12 సంవత్సరాలుగా నన్ను కలుస్తూనే ఉన్నప్పటి నుండి విశాల్ నాకు ఇచ్చిన గీతాలు ఇప్పటికీ నా దగ్గర ఉన్నాయి. అవన్నీ అద్భుతాలే. విశాల్ గురించి, అతని టాలెంట్ గురించి, అతని ఎదుగుదల గురించి తెలుసుకోవడం నాకు ఎప్పుడూ ఆనందంగానే ఉంటుంది. తుమ్ హో తో పాటతో మరోసారి అద్భుతాన్ని క్రియేట్ చేశారు. సయారా సినిమా నుండి మూడవ పాటతో అతని ప్రతిభను బయటపెట్టడానికి మేం ఎంతో ఎదురుచూశాం. అతని సంగీతాన్ని ఇష్టపడే వారు, అతని అత్యుత్తమ రొమాంటిక్ పాటను విని ఎంతో థ్రిల్ అవుతారు. విశాల్ సంగీతాన్ని ఇష్టపడే వారు తుమ్ హో తో పాటతో ప్రేమలో పడతారు' అని అన్నారు.
'సయారా' టీజర్‌కు అన్ని వైపుల నుంచి ప్రశంసలు వచ్చాయి. కాలాతీత ప్రేమకథలను సృష్టించడంలో పేరుగాంచిన YRF, మోహిత్‌లు ఈ సారి మరోసారి కల్ట్ క్లాసిక్ లవ్ స్టోరీని ఆడియెన్స్‌కు అందించబోతోన్నారు. సయ్యారా టైటిల్ కూడా ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించింది. దీని అర్థం సంచరించే నక్షత్రం. ఎల్లప్పుడూ ప్రకాశిస్తూ, ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ ఉంటుంది. కానీ ఎప్పుడూ ఎవ్వరికీ అందదు. కేవలం వర్ణించడానికి ఉపయోగిస్తారు. ఈ చిత్రం ద్వారా అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు హీరోగా పరిచయం చేస్తున్నారు. అనీత్ పద్దా ఈ చిత్రంలో కథానాయికగా నటించారు. సయారాను అక్షయ్ విధాని నిర్మించారు. జూలై 18, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.
YRF గత 50 సంవత్సరాల సినీ చరిత్రలో భారతదేశానికి అన్ని కాలాలలోనూ కల్ట్ రొమాంటిక్ చిత్రాలను అందించింది. ప్రధానంగా యష్ చోప్రా, ఆదిత్య చోప్రా దర్శకత్వంలో ఎన్నో గొప్ప ప్రేమ కథా చిత్రాలు వచ్చాయి. మోహిత్ సూరి గతంలో ఆషికి 2, మలంగ్, ఏక్ విలన్ వంటి గొప్ప లవ్, రొమాంటిక్ చిత్రాలను తెరకెక్కించిన సంగతి తెలిసిందే.

## విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, పూరి కనెక్ట్స్ అత్యంత ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో హీరోయిన్ గా సంయుక్త

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హై-ఆక్టేన్ కథలకు పాపులరైన పూరి, తన సిగ్నేచర్ మాస్, కమర్షియల్ స్టయిల్ ని విజయ్ సేతుపతి మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో బ్లెండ్ చేసి ఒక యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతున్నారు. ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ నిర్మిస్తారు. అన్ని ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీలు పూర్తయ్యాయి.



ఈ సినిమాలోని కీలక నటీనటులను నిర్మాతలు ఒకరి తర్వాత ఒకరిని అనౌన్స్ చేస్తున్నారు. టబు, దునియా విజయ్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పుడు, టాలీవుడ్ లక్కీ చార్మ్‌గా సంయుక్త ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇది రెగ్యులర్ హీరోయిన్ పాత్ర కాదు. సంయుక్త పాత్ర కథనంలో కీలకంగా ఉంటుంది. ఎమోషనల్ డెప్త్, పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే పాత్రలో కనిపించబోతున్నారు. కథ, ఆమె పాత్రతో సంయుక్త చాలా థ్రిల్ అయ్యింది. షూటింగ్ స్టార్ట్ చేయడానికి ఆసక్తిగా వుంది. ఫస్ట్ షెడ్యూల్ కోసం లొకేషన్లను ఖరారు చేయడానికి టీం ఇటీవల హైదరాబాద్, చెన్నైలలో రెక్కీని పూర్తి చేసింది. జూన్ చివరి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

## జూలై 11న హీరో సుహాస్ బ్యూటిఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ' ఓ భామ అయ్యో రామ' విడుదల

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రాన్ని జూలై11న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు మేకర్స్.
ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ " ఇదొక బ్యూటిఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్. అన్ని వర్గాలకు కావాలసిన అంశాలు ఇందులో ఉంటాయి. ముఖ్యంగా ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ అందర్ని అలరిస్తుంది.
ఇదొక క్యూట్ అండ్ ఎంటర్‌టైనింగ్ లవ్‌స్టోరీలా సినిమాలోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీ ఈ సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్. రామ్‌గా సుహాస్, సత్యభామగా మాళవిక మనోజ్‌లు ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతారు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచుతాయి. ఖర్చు విషయంలో నిర్మాత ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించాడు.
ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ సాధారణంగా లవ్ రొమాంటిక్ కామెడీ సినిమాలను అందరం ఇష్టపడుతుంటాము. ఇప్పుడు అదే తరహాలో సుహాస్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఓ భామ అయ్యో రామ. అందరిని నవ్వించే వినోదమైన యువకుడి చుట్టూ తిరిగే ఓ కథగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఖర్చు విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం. తప్పకుండా ఈ చిత్రం సుహాస్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. జూలై 11న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు థియేటర్‌లో ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756